

భారీగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు


3

అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



WANTED రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103



సంపుటి - 2 సంచిక -18 శనివారం 15 మార్చి 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -8 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


## తెలంగాణ గడ్డ నాకు పునర్జన్మనిచ్చింది

**: పవన్ కల్యాణ్**

**-పిఠాపురంలో జనసేన ఆవిర్భావ సభ**

**తెలంగాణ కోటి రతనాల వీణ అని కొనియాడిన పవన్ కల్యాణ్**

**మా అన్న గద్దరన్న అంటూ ఎమోషనల్ స్పీచ్**



**పిఠాపురం మార్చి14(జర్నలిస్టు వార్త):** జయకేతనం సభలో జనసేనాని పవన్ కల్యాణ్ తెలంగాణ ప్రస్తావన తీసుకువచ్చారు. జనసేన జన్మస్థలం తెలంగాణ అయితే... ఆంధ్రప్రదేశ్ కర్మస్థలం అని పేర్కొన్నారు. తెలంగాణ కోటి రతనాల వీణ అని కొనియాడారు. ఆ రోజున కరెంట్ షాక్ తగిలి చనిపోబోయిన తనకు కొండగట్టు ఆంజనేయస్వామి దీవెన, తెలంగాణ అన్నదమ్ముల దీవెన, తనను ప్రేమించే ప్రజలందరి దీవెన ఉన్నాయని... తద్వారా తెలంగాణ భూమి తనకు పునర్జన్మనిచ్చిందని వివరించారు. అలాంటి తెలంగాణ నేల తల్లికి హృదయపూర్వక వందనాలు తెలుపుకుంటున్నానని వెల్లడించారు. బండినెక బండికట్టి అంటూ కాలికి గజ్జెకట్టిన వాడు, నేను కనిపిస్తే ఎలా ఉన్నావురా తమ్మీ అని ఆప్యాయంగా పలకరించే మన మధ్య లేని నా అన్న, మన గద్దరన్న నేల నుంచి వచ్చిన తెలంగాణ జనసైనికులకు, వీర మహిళలకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. మీరు అందరి దృష్టిలో రాణి రుద్రమ్మలు. సూర్యభగవానుడి లేలేత కిరణాలు మా వీరమహిళలు... తేడా వస్తే కాల్చి ఖతమ్ చేసే లేజర్ బీమ్ లు మా జనసేన వీరమహిళలు. మీకు నేను రుణపడి ఉంటాను. జనసేన పుట్టింది తెలంగాణ గడ్డపైనే" అని పవన్ కల్యాణ్ వివరించారు. **మిగతాది 6లో...**

## నేడు అసెంబ్లీకి కీలక బిల్లులు





**బిసి రిజర్వేషన్లు, ఎస్‌సి వర్గీకరణపై బిల్లులు ప్రవేశపెట్టనున్న మంత్రులు**

**గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలుతెలిపే తీర్మానంపై మాట్లాడనున్నసిఎం**

**కీలక బిల్లులపై17,18 తేదీల్లో చర్చ**

**హైదరాబాద్ మార్చి14(జర్నలిస్టు వార్త)::** గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మాణంపై శనివారం ఉదయం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో మాట్లాడనున్నారు. ఆ తర్వాత మధ్యాహ్నం సభలో బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ ముసాయిదా బిల్లులను ప్రవేశపెట్టనున్నారు. అలాగే సభలో పొట్టి శ్రీ రాములు తెలుగు యూనివర్సిటీ సవరణ బిల్లు 2025ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదించనున్నట్లు శాసనసభ కార్యాలయం విడుదల చేసిన బులిటన్ లో పేర్కొంది. ఈనె 16న ఆదివారం శాసనసభకు సెలవు. 17, 18 తే దీల్లో రెండు రోజుల పాటు బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లులపై చర్చిస్తారు. అనంత రం వీటి అమలుకు కేంద్ర ప్రభుత్వానికి పంపనున్నది. ఆతర్వాత ఈ ఆర్థిక సంవత్సరం 2025 -26 వార్షిక బడ్జెట్‌ను 19వ తేదీన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో ప్రవేశపెడతారు. దీ నిని శాసనమండలిలో శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బా బు ప్రవేశపెడతారు. ఆతర్వాత ఉభయ సభలు ఆరోజు వాయిదా పడతాయి. దీనిపై సభ్యుల అధ్యయనం కోసం 20 వ తేదీన సభకు సెలవు ప్రకటించి తిరిగి 21, 22 తేదీల్లో రాష్ట్ర బడ్జెట్ పద్దులపై చర్చ జరుగనున్నది.

## దేశవ్యాప్తంగా హెూలీ సంబరాలు

దేశవ్యాప్తంగా హెూలీ సంబరాలు అంబరాన్నంటాయి. చిన్న,పెద్దా తేడా లేకుండా అందరూ రంగులు చల్లుకుంటూ ఆనందడోలికల్లో మునిగితేలారు. ఉత్తర భారతం రంగుల హరివిల్లుగా మారింది. కేంద్ర మంత్రులు, ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు వేడుకల్లో పాల్గొన్నారు. రాష్ట్రంలో రాజ్‌భవన్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో గవర్నర్ చిన్నారులతో హెూలీ జరుపుకున్నారు. 2లో.



## గ్రూప్-3 ఫలితాలు విడుదల

**సత్తా చాటిన పురుషులు టాప్ 10లో ఒక్కరు..టాప్ 50లో నలుగురు మహిళలు**

**2,49,567 మంది జనరల్ ర్యాంకుల ప్రకటన**

**అతి తక్కువ సమయంలోనే ఫలితాలు : టిజిపిఎస్‌సి ఛైర్మన్ బుర్రా వెంకటేశం**



హైదరాబాద్:**మార్చి 14 (జర్నలిస్టు జర్నీ న్యూస్):** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-3 పరీక్షా ఫలితాలను విడుదల చేసింది. మొత్తం 2లక్షల 49వేల 557 మందికి సంబంధించిన జనరల్ ర్యాంకులతో పాటే ఫైనల్ కీని సైతం విడుదల చేసినట్లు ప్రకటించింది. ఈ నెల 10న గ్రూప్ 1, 11న గ్రూప్ 2 ఫలితాలు విడుదల చేసిన టీజీపీఎస్సీ షెడ్యూల్ ప్రకారం గ్రూప్ 3 ఫలితాలను శుక్రవారం విడుదల చేసింది.

**మిగతాది 2లో...**

## బ్రిటన్‌లో చిరంజీవికి అరుదైన గౌరవం

బ్రిటన్ పార్లమెంట్లో జీవిత సాఫల్య పురస్కారంతో సత్కారం



8లో

## ఈ నెల 24, 25 తేదీల్లో బ్యాంకర్ల దేశవ్యాప్త సమ్మె

**వారంలో ఐదు రోజుల పని దినాలతో పాటు వివిధ డిమాండ్లపై ఐబీఏతో చర్చలు**

**చర్చలు సఫలం కాలేదని యూఎఫ్‌బీయూ వెల్లడి**

**సమ్మెకు పిలుపునిచ్చిన తొమ్మిది బ్యాంకు ఉద్యోగ సంఘాలతో కూడిన యూఎఫ్‌బీయూ**




2లో

## ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేసినా రూపాయి తేలేదు

### రేవంత్ ఢిల్లీ పర్యటనలపై కెటిఆర్ విమర్శలు



హైదరాబాద్:**మార్చి14(జర్నలిస్టు వార్త):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదేపదే ఢిల్లీ పర్యటనలు చేసినా రాష్ట్రానికి ఎటువంటి నిధులు తీసుకురాలేకపోతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. సీఎం పదవి చేపట్టినప్పటి నుంచి రేవంత్ రెడ్డి మొత్తం 39 సార్లు ఢిల్లీకి వెళ్లినప్పటికీ, రాష్ట్రాభివృద్ధికి ఒక్క రూపాయి కూడా తీసుకురాలేకపోయారని కేటీఆర్ విమర్శించారు. రేవంత్ తీరు 'గల్లీలో హోదా మరిచి తిట్లు, ఢిల్లీలో చిట్‌చాట్లు' అన్నట్లు ఉందని, తన కార్యాలయం దాటి బయటకి రావడానికైనా తడబడే రేవంత్ ఢిల్లీలో మాత్రం మాటలతో కోటలు కట్టే ప్రయత్నం చేస్తున్నారని సెటైర్ వేశారు. ఈ మేరకు ఇవాళ కేటీఆర్ తన ట్విట్టర్ ఖాతాలో పలు ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో సాగునీటి సమస్య తారాస్థాయికి చేరుకున్నా, పంటలు ఎండిపోతున్నా, రైతులు బిక్కుబిక్కుమంటూ విలవిలలాడుతున్నా సీఎం కనీసం సమీక్ష సమావేశం కూడా నిర్వహించకుండా ఢిల్లీకి వరుసగా పర్యటనలు నిర్వహించడం సరికాదని ఆయన మండిపడ్డారు. రాహుల్ గాంధీతో రేవంత్ రెడ్డి వ్యక్తిగత సంబంధాల గురించి తెలంగాణ ప్రజలకు ఎలాంటి అవసరం లేదని, మీ సంబంధం మీకే, దాని వల్ల తెలంగాణ ప్రజలకు ఏ మేలు జరుగుతుందో చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలు గత ఎన్నికల్లో మీ పార్టీకి ఓటు వేసి మోసపోయామని ఇప్పుడు గ్రామా గ్రామాన, గల్లీ గల్లీల్లో తీవ్ర అసంతృప్తితో బయటపడుతున్నారు. అయితే, ప్రజల వాస్తవ సమస్యలపై స్పందించాల్సిన సీఎం మాత్రం తమ బాధలను పట్టించుకోకుండా ఢిల్లీ చుట్టూ తిరుగుతూ రాజకీయ లబ్దిపొందే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. 'ముఖం బాగోలేక అద్దం పగలగొట్టినట్లు, పాలన చేయలేక పాతగజ్జెలు మోగించినట్లు హామీలు అమలు చేయక, గాలిమాటలతో రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు,' అంటూ కేటీఆర్ ఘాటుగా విమర్శించారు. చివరగా, 'జాగో తెలంగాణ జాగో' అంటూ ప్రజలను అప్రమత్తం చేయాలని తన ట్వీట్‌లో పిలుపునిచ్చారు.

## బిఆర్ఎస్ నిరసనల హెూరు

**జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేయడంపై రాష్ట్రవ్యాప్తంగా వెల్లువెత్తిన నిరసనలు**

**పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు ఆందోళనలబాట**

**అనేకచోట్ల కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మల దహనం**

**కెసిఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన రేవంత్‌పై ఫిర్యాదులు**



5లో.

## చట్టసభలంటే విలువ లేని బిఆర్ఎస్

**స్పీకర్‌నే నిందించి...నిరసనలు చేయడమా**

**బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి పొన్నం**



2లో.

# దేశవ్యాప్తంగా హెూలీ సంబరాలు

హైదరాబాద్:**మార్చి14(జర్నలిస్టు వార్త):**
రాష్ట్రవ్యాప్తంగా హెూలీ సంబురాలు అంబరాన్ని తాకాయి. చిన్నా పెద్దా రంగులు చల్లుకుంటూ సందడి చే శారు. పలు చోట్ల కామదహన వేడుకలు నిర్వహించారు. శుక్రవారం ఉదయం నుంచి పలు ప్రాంతాల్లో యువకులు కేరితలు కొడుతూ హెూ లీ వేడుకలను చేసుకున్నారు. యువత బ్యాండ్ మేళాలతో నృత్యాలు చేస్తూ సంబురాల్లో మునిగి తేలిపోయారు. చిన్న, పెద్ద తేడా లేకుండా అందరూ బయటికి వచ్చి హెూలీ సెలెబ్రేషన్స్ లో పాల్గొనడంతో నిత్యం ట్రాఫిక్ తో నిండిపోయే హైదరాబాద్ రోడ్లు శు క్రవారం హెూలీ రంగులతో కలర్ ఫుల్ గా మారాయి. పలు ప్రాంతాల్లో హెూలీ ఈవెంట్స్ నిర్వహించారు. నెక్లెస్ రోడ్‌లోని పీపుల్స్ ప్లాజాలో యువత సందడి చేశారు. కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి ఒకరిపై ఒకరు రంగులు చల్లుకున్న వారితో ఆ ప్రాంతమంతా కోలాహలంగా మారింది. వారి ఉత్సాహానికి సంగీతం ఇంకాస్త జోష్ పెంచింది. హుషారెత్తించే డీజే సాంగ్స్ స్టెప్పులతో హెూరెత్తించారు. బేగంబజార్‌లో యూత్ హెూలీ ఆడి చిందేశారు. రంగు జల్లుకుంటూ కేరింతలు కొట్టారు. ప్రతి గల్లీలో కుర్రకారు డీజే సాం గ్స్.. రెయిన్ డ్యాన్స్‌లతో ఉర్రూతలూగించారు. కూకట్‌పల్లిలో మస్త్ గ్రాండ్‌గా హెూలీ పండుగ సెలెబ్రేట్ చేసుకున్నారు. అమ్మాయిలు, అబ్బాయిలు మస్త్ ఎంజాయ్ చేశారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నూ హెూలీ సెలబ్రేషన్స్ నెక్స్ లెవల్‌లో జరిగాయి. ఆనందోత్సాహాల మధ్య ఉ స్మానియా విశ్వవిద్యా లయంలో హెూలీ వేడుకలు జరిగాయి. ఆర్ట్స్ కళాశాల వద్ద ఏర్పాటుచేసిన వేడుకల్లో వేలాది మంది విద్యార్థులు పాల్గొని రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా పాల్గొన్నారు. డిజె పాటలకు డ్యాన్స్‌లతో హెూరెత్తించారు. ఇదిలా ఉండగా హైదరాబాద్‌లో 60 అంతస్తుల బిల్డింగ్ పై హెూలీ సె లెబ్రేషన్స్ కి సంబందించిన వీడియో నెట్టింట వైరల్ గా మారింది. హైదరాబాద్ లోని కోకాపేటలో ఉన్న దక్షిణ భారతదేశం లోనే అత్యంత ఎత్తైన టవర్ ఎస్ఎఎ స్ క్రౌన్‌పై పై స్కై బ్లాస్ట్ హెూలీ నిర్వహించారు నిర్వాహకులు. 60 అం తస్తుల భవనంపై నిర్వహించిన ఈ స్కై బ్లాస్ట్ ఆకాశానికి రంగు అద్దినట్లు ఉందంటూ నెటిజన్స్ కామెంట్ చేశారు. స్కై బ్లాస్ట్ హెూలీలో రం గుల తుఫాన్, 360ఓ స్కై వ్యూ ప్రత్యేకంగా నిలిచాయి. హెూలీ పండుగ సందర్భంగా తన కుటుంబ సభ్యులతో కలిసి సికింద్రాబాద్‌లోని బోయిన్‌పల్లిలో ఉన్న తన నివాసంలో పెద్ద ఎత్తున ఎంఎల్ఎ మల్లారెడ్డి సంబురాలు జరుపుకున్నారు. మల్కాజిగిరి ఎంఎల్ఎ రాజశేఖర్ రెడ్డిలు వారి కుటుంబ సభ్యులతోనూ, పిల్లలతోనూ కలిసి నృత్యాలు చేస్తూ సందడిగా గడిపారు. ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, రాజశేఖర్‌రెడ్డిలు ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ సందడి చేశారు. హెూలీ సందర్భంగా ఈసారి పోలీసులు కూడా చాలా అప్రమత్తమయ్యారు.. అందుకు కారణం రంజాన్ మాసంలో వచ్చే రెండో శుక్రవారం కూడా కావటమే. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయం ఘటన జరగకుండా పోలీసులు గట్టి చర్యలు తీసుకున్నారు.

# చట్టసభలంటే విలువ లేని బిఆర్ఎస్

## స్పీకర్‌నే నిందించి...నిరసనలు చేయడమా

## బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి పొన్నం



హైదరాబాద్:**మార్చి14(జర్నలిస్టు వార్త):**
చట్టసభల్లో ప్రజాస్వామ్యానికి సభకు నాయకుడు ముఖ్యమంత్రి అయితే, సభ మొత్తానికి అధిపతి స్పీకర్ అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అటువంటి స్పీకర్ ని పట్టుకొని సభ మీ ఒక్కడిది కాదు అని మాట్లాడడం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమే గాకుండా మొత్తం సభనే అవమానించడం అని మంత్రి అన్నారు. స్పీకర్ మళ్ళీ అవకాశం ఇచ్చి పొరపాటు అంటుంటే కూడా సరిదిద్దుకోకుండా ..సభ మీది కాదు అని మాట్లాడిన జగదీశ్ రెడ్డి ముమ్మాటికి శిక్షార్హుడని అన్నారు. ఇంతచేసి తమకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారు అని ఆయన మండిపడ్డారు. ఇవన్నీ గమనిస్తున్న బీఆర్ఎస్ నాయకత్వం కూడా జగదీశ్వర్ రెడ్డి చేసింది తప్పు.. స్పీకర్ ని సభలో ఇలా మాట్లాడడం మంచిది కాదని చెప్పడం లేదంటే వారికి సభ పట్ల ఎంత గౌరవం ఉందో తెలుస్తుందని అన్నారు. అడ్డంగా సభావేదికగా స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసి, ధర్నాలు చేయడం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ప్రవర్తించిన వాళ్ళే ఈరోజు నిరసనలు తెలుపుతున్నారు అంటూ పొన్నం ప్రభాకర్ విమర్శించారు. రాష్ట్రంలో నిరసనలకు బీఆర్ఎస్ పిలుపునివ్వం హాస్యాస్పదం అని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడడానికి కనీసం జ్ఞానం అయినా బీఆర్ఎస్ పార్టీకి రావాలి అని పేర్కొన్నారు. సభలో ఏ విధంగా ఉండాలి సభ వేదికపై ఏ విధంగా ప్రవర్తించాలో తెలిసి కూడా ఇలా చేస్తున్నారంటే ఇది ఉద్దేశ్యపూర్వకంగా చేస్తున్నారని అనేది అర్థం అవుతుందన్నారు. ఇది ప్రజలు గమనించాలి.. సభకు కొన్ని సంప్రదాయాలు పద్ధతులు ఉంటాయన్నారు. దళితుడు కాబట్టి ఆ విధంగా వ్యవహరించారని మాట్లాడుతున్నారు.. ఇదే బీఆర్ఎస్ గతంలో శాసన మండలి చైర్మన్ మీద కాగితాలు పడేసారని ఇద్దరు సభ్యులను తొలగించి బర్తరఫ్ చేశారు.. ప్రజాస్వామ్యంలో ఇది మర్చిపోయారా?.. ఇటువంటి మాటలు, నిరసనలు వద్దు ఎందుకంటే ఇది బీఆర్ఎస్ కి మంచిది కాదని పొన్నం సూచించారు.

--------------------

# గ్రూప్-3 ఫలితాలు విడుదల

ఈ సారి గ్రూప్ 3లో పురుషులు సత్తా చాటారు. 400 మార్కులకు జరిగిన పరీక్షలో ఓ అభ్యర్థి 339.239 మార్కులు సాధించారు. మొదటి పది ర్యాంకుల్లో కేవలం ఒక్కరు మాత్రమే మహిళ కాగా మొదటి 50 ర్యాంకుల్లో కేవలం 4 మహిళలే ఉండటం గమనార్హం. 2022 డిసెంబర్ లో మొత్తం 1388 పోస్టుల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయగా 5 లక్షల 36వేల 400 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. గత ఏడాది నవంబర్ 17,18 తేదీల్లో నిర్వహించిన పరీక్షకు 50.24 శాతం అంటే 2 లక్షల 67వేల 921 మంది అభ్యర్థులు మాత్రమే హాజరయ్యారు.
వీరిలో 18 వేల 364 మంది ఓఎంఆర్ ఇన్ వ్యాలీడ్ కాగా 2 లక్షల 49వేల 557 మంది జనరల్ ర్యాంకులను టీజీపీఎస్సీ ప్రకటించింది. జనవరి 8న గ్రూప్ 3 ప్రాథమిక కీ విడుదల చేసిన కమిషన్ 8 నుంచి 12వ తేదీ వరకు కీ పై అభ్యంతరాలను స్వీకరించింది. అయా అభ్యంతరాలను నిపుణుల కమిటీ పరిశీలించిన అనంతరం తుది కీ, జనరల్ ర్యాంకులు విడుదల చేసినట్టు కమిషన్ పేర్కొంది. అభ్యర్థులు టీజీపీఎస్సీ అధికారిక వెబ్ సైట్‌లో లాగిన్ ఐడీ ద్వారా ఫలితాలు చూసుకోవచ్చని తెలిపింది. జనరల్ ర్యాంకుల ఆధారంగా సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కి ఎంపికైన అభ్యర్థులకు వ్యక్తిగత సమాచారం ఇవ్వటంతోపాటు వెబ్ సైట్ లోనూ వివరాలు పొందుపరుస్తామని స్పష్టం చేసింది. హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టులకు నిర్వహించిన పరీక్షల తుది ఫలితాలను ఈ నెల 17న, ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ ఉద్యోగ పరీక్షల తుది ఫలితాలను ఈ నెల 19న ప్రకటించనున్నారు.
అతి తక్కువ సమయంలోనే ఎలాంటి తప్పులు లేకుండా గ్రూప్స్ ఫలితాలు విడుదల చేశామని టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం అన్నారు. అభ్యర్థులు ఆత్మవిశ్వాసంతో ఉండాలని కమిషన్ ఇచ్చిన అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని కోరాడు. ఈసారి ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్-1 ఫలితాలు విడుదల చేశామని వెల్లడించారు. హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టులకు నిర్వహించిన పరీక్షల తుది ఫలితాలను ఈ నెల 17న, ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ ఉద్యోగ పరీక్షల తుది ఫలితాలను ఈ నెల 19న ప్రకటించనున్నట్లు తెలిపారు. గ్రూప్ 3 ఫలితాల విడుదల సందర్భంగా అతి తక్కువ సమయంలోనే ఎలాంటి తప్పులు లేకుండా గ్రూప్స్ ఫలితాలు విడుదల చేశామన్నారు. అభ్యర్థులు ఆత్మవిశ్వాసంతో ఉండాలని కమిషన్ ఇచ్చిన అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని కోరారు.

# ఢిల్లీ కేంద్రంగా బిజెపిపై కాంగ్రెస్ కుట్రలు

## : బిజెపి ఎంపి లక్ష్మణ్

ఢిల్లీ కేంద్రంగా బిజెపిపై కాంగ్రెస్ కుట్రలకు తెర లేపిందని బిజెపి సీనియర్ నేత, రాజ్యసభ ఎంపి లక్ష్మణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. నగరంలో శుక్రవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ దక్షిణాదిలో బీజేపీ శరవేగంగా బలపడుతోందని.. అందుకే డీలిమి టేషన్ పేరుతో తమిళ నాడు లో అధికారంలో ఉన్న డీఎంకే దేశ వ్యాప్తంగా దుష్ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. నియోజకవర్గాల పునర్వి భజనతో ఎలాంటి నష్టం ఉండదని, ఎందుకు ఇంత రాద్ధాంతం చేస్తున్నారో వారికే తెలియాలని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.
అయినా 2026 తరువాతే డీలిమిటేషన్ ప్రక్రియ ప్రారంభం అవుతుందని తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయలేక రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కార్ ఆపసోపాలు పడుతోం దని.. సంవత్సరం కాలంలోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని కామెంట్ చేశారు. రాష్ట్రంలో పరిణామాలను ప్రజలు గమనిస్తూనే ఉన్నారని.. తెలంగాణలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని అన్నారు. డీలిమిటేషన్ అంశంపై అఖిలపక్ష సమావేశం ఎందు కని, ఆరు గ్యారంటీలపై ముందుగా మీటింగ్ పెట్టాల్సిందేని ఎంపి లక్ష్మణ్ డిమాండ్ చేశారు.

# ఆర్‌టిసి బస్సు పల్టీ..35 మందికి గాయాలు



హైదరాబాద్:**మార్చి14(జర్నలిస్టు వార్త):**
టికెట్లు తీసేందుకు ఆర్‌టిసి ప్రైవేట్ బస్సును పక్కకు ఆపే క్రమంలో పల్టీ పడి 35 మందికి గాయాలయ్యాయి. ఈ సంఘటన వికారాబాద్ జిల్లా, పరిగిలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. బాధితుల కథనం ప్రకారం.. పరిగి ఆర్‌టిసి డిపోకు చెందిన ప్రైవేట్ బస్సు శుక్రవారం రాత్రి 7.15 నిముషాలకు పరిగి నుంచి షాద్‌నగర్ బస్సు బయలుదేరింది. పరిగిలో శుక్రవారం మార్కెట్ కావడంతో 80 మంది వరకు బస్సులో ప్రయాణికులు ఉన్నారు. పరిగి మున్సిపల్ పరిధి దాటాక సయ్యద్ మల్కాపూర్ గ్రామం సమీపం వద్ద టికెట్లు తీసుకునేందుకు బస్సును రోడ్డు పక్కకు డ్రైవర్ ఆపాలనుకున్నాడు. ఇటీవలే రోడ్డు వేసి క్రమంలో ఎత్తు పెంచారు. రోడ్డు పక్కన సైడ్ బర్మ్ మట్టి వేసినప్పటికీ గుంతగా ఉంది. ఈ విషయాన్ని గమనించకుండా ఆర్‌టిసి డ్రైవర్ బస్సును పక్కకు దింపే ప్రయత్నం చేశాడు. దీంతో ఒక్కసారిగా పక్కనే గుంతలో బస్సు అదుపుతప్పి పల్టీ పడడంతో ప్రయాణికులు ఒకరికిపై ఒకరు పడ్డారు. వీరిలో ఐదుగురికీ తీవ్రంగా, మరో 30 మందికి స్వల్పంగా గాయాలయ్యాయి. క్షతగాత్రులను వెంటనే పరిగి ప్రభుత్వ తరలించారు. మరికొందరు ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్సలు చేయించుకున్నారు. కాగా, ఆర్‌టిసి డ్రైవర్ పర్వతాలు తన పక్కన ఓ మహిళతో జోకులు చేస్తూ మాట్లాడుతూ.. అజాగ్రత్తగా నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని పలువురు ప్రయాణికులు ఆరోపించారు. ఈ విషయాన్ని గమనించిన కండక్టర్ సత్యనారాయణ డ్రైవర్‌తో ఏం మాట్లాడుతున్నావ్ అమ్మ అంటూ ఆ మహిళను నిలదీసినా వినకపోవడంతో ప్రమాదం జరిగిందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు. స్వల్ప గాయాలతోనే బతికి బయటపడ్డామని.. లేదంటే పెద్ద ప్రమాదం జరిగేదని వాపోయారు. ప్రమాదానికి కారణమైన డ్రైవర్ పర్వతాలుపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేశారు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్ఐ సంతోష్ కుమార్ సిబ్బందితో క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న డిఎస్‌పి శ్రీనివాస్ సంఘటన స్థలానికి చేరుకున్నారు. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు. ఆర్‌టిసి యాజమాన్యంతో మాట్లాడి మరో బస్సు సౌకర్యం కల్పించి ప్రయాణికులను గమ్యానికి చేరవేశారు.

# ఈ నెల 24, 25 తేదీల్లో బ్యాంకర్ల దేశవ్యాప్త సమ్మె : యూఎఫ్‌బీయూ




హైదరాబాద్:**మార్చి14(జర్నలిస్టు వార్త):**
వారంలో ఐదు రోజుల పని దినాలతో పాటు పలు డిమాండ్లపై ఇండియన్ బ్యాంకు అసోసియేషన్స్ (ఐబీఏ)తో జరిగిన చర్చలు సఫలం కాకపోవడంతో యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యూఎఫ్‌బీయూ) ఈ నెల 24, 25 తేదీల్లో రెండు రోజుల పాటు దేశవ్యాప్త సమ్మెను ప్రకటించింది. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఉద్యోగులు, ఆఫీసర్ డైరెక్టర్ పోస్టులను భర్తీ చేయాలన్న అంశాలు యూఎఫ్‌బీయూ డిమాండ్లలో ఉన్నాయి. ఆర్థిక సేవల విభాగం ఇటీవలి సూచనలను ఉపసంహరించుకోవాలని, ఇవి ఉద్యోగ భద్రతకు ముప్పు కలిగిస్తున్నాయని యూఎఫ్‌బీయూ ఆందోళన వ్యక్తం చేస్తోంది. గ్రాట్యుటీ చట్టాన్ని సవరించాలని, పరిమితిని రూ. 25 లక్షలకు పెంచాలని, ఆదాయపు పన్ను నుంచి మినహాయింపును ఇవ్వాలని తొమ్మిది బ్యాంకు ఉద్యోగ సంఘాలతో కూడిన యూఎఫ్‌బీయూ డిమాండ్ చేస్తోంది.

# గ్రీన్‌కార్డుతో శాశ్వత నివాసం రాదు


## అమెరికా ఉపాధ్యక్షుడు జెడి.వాన్స్



**న్యూఢిల్లీ:** గ్రీన్‌కార్డు ఉన్నంత మాత్రాన అమెరికా లో నిరంతరం ఉండలేరని, ఆ హక్కు గ్రీన్‌కార్డు హెూల్డర్లకు ఉండబోదని, అమెరికా ప్రభుత్వం తలచుకుంటే వారిని వారి దేశాలకు డిపోర్ట్ చేయొచ్చు ని అమెరికా ఉపాధ్యక్షుడు జెడి.వాన్స్ అన్నారు. అ మెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 'ట్రంప్ గోల్డ్ కా ర్డ్'ద్వారా విదేశీయులు అమెరికాపౌరసత్వం పొం దొచ్చని, అయితే అందుకు ఐదు మిలియన్ డాలర్లను అమెరికాలో పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంద న్న నేపథ్యంలో వాన్స్ ఈ వ్యాఖ్యలు చేశారు. పాలస్తీనా అనుకూల కార్యకలాపాలు నిర్వహించినందుకుగాను కొలంబియా యూనివర్శిటీ విద్యార్థిని డిపోర్ట్ చేసే విషయం గురించి చెబుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గ్రీన్ కార్డు అనేది ప్రవాస చట్టాన్ని ఉల్లంఘించే చర్యలు చేపట్టనంత వరకు అమెరికాలో ఉండి, పనిచేసుకునే శాశ్వత నివాస హక్కును ఇస్తుంది. అమెరికాలో అత్యధిక గ్రీన్ కా ర్డులు కలిగిన వారిలో రెండో స్థానం భారతీయుల దే. 'అమెరికా అధ్యక్షుడు లేక విదేశాంగ కార్యదర్శి ఏ ప్రవాసి అయినా తమ దేశంలో ఉండకూడదనుకుంటే అలాంటి వారికి చట్టబద్ధంగా నివసించే హక్కు ఉండదు' అని వాన్స్ వివరించారు.

# భారీగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

హైదరాబాద్:**మార్చి14(జర్నలిస్టు వార్త):**
తెలంగాణలో పగటి ఉష్ణోగ్రతలు భారీగా పెరిగాయి. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటాయి. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఆదిలాబాద్‌లో గురువారం అత్యధికంగా 40.3 డిగ్రీలు, నిజామాబాద్‌లో 40.1 డిగ్రీల ఉష్ణోగ్రతల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ క్రమంలో శుక్రవారం ఆదిలాబాద్, కుమ్రంభీం, మంచిర్యాల, జగిత్యాల జిల్లాలకు వాతావరణ కేంద్రం ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. రాష్ట్రంలో రాగల మూడురోజుల్లో మూడురోజుల్లో ఉదయం పొగమంచే ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. అలాగే, ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు పెరుగుతాయని పేర్కొంది. ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. శనివారం 42 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంటూ.. ఏడు ఏడు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. హైదరాబాద్‌తో పాటు పరిసర ప్రాంతాల్లోనూ 39 డిగ్రీల వరకు గరిష్ఠ ఉష్ణోగ్రతలు రికార్డయ్యే అవకాశం ఉందని పేర్కొంది. సాధారణం కన్నా 3.3 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. రాష్ట్రవ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. ఈ క్రమంలో పలుచోట్ల రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రుతుపవనాల సీజన్ ముగియడంతో.. జనవరి చివరి వారం నుంచే ఎండలు భారీగా పెరిగాయి.



భానుడి ఉదయం నుంచే ప్రతాపం చూపిస్తుండడంతో జనం బెంబేలెత్తిపోతున్నారు. ఉదయం నుంచే భానుడు ప్రతాపం చూపుతుండడంతో జనం అల్లాడిపోతున్నారు. ఎండాకాలానికి ముందే ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతుండడంతో జనం భయాందోళనకు గురవుతున్నారు. ఏప్రిల్, మే మాసాల్లో ఎండలు ఏ స్థాయిలో ఉంటాయోనని పేర్కొంటున్నారు. ఓ వైపు ఎండలు పెరుగుతుండడంతో అందరూ జాగ్రత్తగా ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. అత్యవసరమైతే తప్పా.. ఎండల్లో బయటకు వెళ్లకూడదని సూచిస్తున్నారు. బయటకు వెళ్లినా గొడుగులు వెంట తీసుకువెళ్లాలని.. వడదెబ్బ బారినపడకుండా జాగ్రత్త వహించాలని సూచిస్తున్నారు.

# హనుమకొండ కలెక్టర్ క్యాంప్ కార్యాలయం వద్ద హోలీ సంబరాలు



- ఉత్సాహంగా పాల్గొన్న కలెక్టర్, ప్రజాప్రతినిధులు, అధికారులు





**హనుమకొండ/మార్చి14(జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తన క్యాంపు కార్యాలయం వద్ద ప్రజా ప్రతినిధులు, టీజీవో ప్రతినిధులు, అధికారులతో కలిసి శుక్రవారం హోలీ వేడుకలు ఉత్సాహంగా జరుపుకున్నారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్‌ను కలిసి స్వీట్స్ అందజేసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం, ఉద్యోగులతో కలిసి హోలీ సంబరాల్లో పాల్గొని, శుభాకాంక్షలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చెడుపై విజయమే హోలీ అర్థమని ఈ పర్వదినం ప్రజల జీవితాల్లో ఆనందాన్ని నింపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, వరద రాజేశ్వర్ రావు, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ రావు, టీజీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ. జగన్ మోహన్ రావు, హనుమకొండ టీజీవో అధ్యక్షుడు మురళీధర్ రావు, కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్, ఆకవరం శ్రీనివాస్ కుమార్, మేన శ్రీను, యం. కిరణ్మయి, శ్రీప్రియ, పవిత్ర, శ్రీ లక్ష్మి, హేమలత, ఫణి కుమార్, కోశాధికారి రాజేష్ కుమార్, అప్పయ్య, నవీన్ కుమార్, కోల రాజేష్, శ్రీనివాస్, మాధవ రెడ్డి, రఘుపతి రెడ్డి, వాసం శ్రీనివాస్, విక్రమ్, శ్రీనివాస్ రావు, వినోద్, సంతోష్, సతీష్ రెడ్డి, అశోక్ రెడ్డి, రాజేశ్వర్ కుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హోలీ వేడుకలు

## - సంబరాల్లో వరంగల్ కలెక్టర్ పలువురు అధికారులు





వరంగల్/మార్చి14(జర్నలిస్ట్ వార్త):

హోలీ వేడుకల్లో భాగంగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా కుటుంబ సభ్యులతో వేడుకలును సంబరంగా జరుపుకున్నారు. వారి వెంట పలు శాఖల జిల్లా అధికారులు, టిజిఓ, టిఎన్జిఓస్, తదితర సంఘాలు, తోటి ఉద్యోగస్తులతో కలిసి శుక్రవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో హోలీ వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయినీ రాజేందర్ రెడ్డి, గ్రేటర్ వరంగల్ నగర మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, ఈవి శ్రీనివాస్, నగర ప్రముఖులు కలెక్టర్ డాక్టర్ సత్య శారదాతో కలసి హోలీ పండగ జరుపుకుని ఒకరికి మరొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, సహజమైన



రంగులను వినియోగించినందుకు అభినందించారు. హోలీ పండుగ ఐక్యతకు చిహ్నమని, జాతీయ సమైఖ్యతాభావంతో దేశంలో జరుపుకునే సంబరాల్లో హోలీ ఒకటని అన్నారు. తాను మొదటిసారి వరంగల్ లో హోలీ జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. హోలీ పర్వదినం అందరి జీవితాల్లో సంతోషాన్ని నింపాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలో కలెక్టర్ కూతురు శ్రీయాన్షి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శ్రీయాన్షి అందరికి కుంకుమ తిలకం పెట్టి రంగులు పూసి హోలీ శుభాకాంక్షలు తెలియజేయడం వేడుకలకు మరింత ఉత్సాహం తోడైంది. కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా అధికారులు, టీజీవో, టిఎన్జిఓస్ సంఘాల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు హోలీ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొని, ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ పండుగను ఉల్లాసంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో జెడ్పి సీఈఓ రామీరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా మత్సశాఖ అధికారి నాగమణి, డిపిఆర్ఓ ఆయూబ్ అలీ, టీజీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ. జగన్ మోహన్ రావు, రాష్ట్ర కార్యదర్శి కిరణ్మయి, వరంగల్ జిల్లా అధ్యక్షులు రామ్ రెడ్డి, కార్యదర్శి ఫణి కుమార్, ఎన్జిఓస్ జనరల్ సెక్రటరీ వేణుగోపాల్, హేమ నాయక్, సదానందం, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి, సాంప్రదాయాలను తెలియజేసే పండుగే హోలీ









**-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,**

**-ఎస్పి కిరణ్ ఖరే**

**భూపాలపల్లి/మార్చి14(జర్నలిస్ట్ వార్త)**

మన సంస్కృతి, సాంప్రదాయాలను తెలియజేసే పండుగే హోలీ పండగని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కుటుంబ సభ్యులు, ఎస్పీ కిరణ్ ఖరే, క్యాంపు కార్యాలయ సిబ్బందితో కలిసి సహజ సిద్ధమైన రంగులతో హోలీ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ హోలీ అనేది రంగుల పండుగ విభేదాలను తొలగించి స్నేహం, ఐక్యతను పెంపొందించే ప్రత్యేకమైన పర్వదినమని పేర్కొన్నారు. సమాజంలో అందరూ సఖ్యతగా, సోదరభావంతో కలిసిమెలసి ఉండేందుకు ఇలాంటి పండుగలు ఎంతో దోహదపడతాయని ఆయన తెలిపారు.

ఈ వేడుకలో కలెక్టర్ సతీమణి, క్యాంపు సిబ్బంది పాల్గొని హోలీ పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. కలెక్టర్ ఎస్పీ కలిసి రంగులు చల్లుకుని, సంతోషాన్ని పంచుకున్నారు.

# నేటినుంచి ఆలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు

**పర్వతగిరి/మార్చి14(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని గోపనపల్లి గ్రామంలో గల దూడల మల్లికార్జున స్వామి ఆలయంలో నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు ఈనెల15వ, తేదీ నుంచి 19వ, తేదీ వరకు చేపట్టనున్నట్టు ఆలయ చైర్మన్ బెల్లం రాధిక రాజు తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ 15వ, తేదీన గ్రామదేవతల పూజలతో కార్యక్రమం ప్రారంభం కానున్నట్లు తెలిపారు. 16న హోమం దాన్యాధివాసం, శయ్యాధివాసం, 17న యంత్ర ప్రతిష్ట మహా కుంభాభిషేకం, మహా అన్నదానం,18న ఎల్లమ్మ తల్లికి బోనాలు, 19న స్వామివారి దర్శనాలతో ఉత్సవాలు ముగిస్తాయని వారు తెలిపారు. గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.



### ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చేంత వరకు

# ఉద్యోగ నియామకాలు నిలిపి వేయాలి



**కల్లూరు/మార్చి14(జర్నలిస్ట్ వార్త):** ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చేంత వరకు ఉద్యోగ నియామకాలు నిలిపి వేయాలని మాజీ మండల అధ్యక్షులు బొక్క వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ ఆదేశాలతో చేపట్టిన రిలే నిరసన దీక్షలు రెండో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చేంతవరకు గ్రూప్ 1 గ్రూప్ 2లతో పాటు అన్ని రకాల ఉద్యోగ ఫలితాలను నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బోల్లేపోగు కృష్ణ, ఇనపనూరి వెంకటేశ్వర్లు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు,వెంగల వెంకటేశ్వర్లు, ఖమ్మంపాటి పుల్లారావు, తాళ్లూరి సుమన్, ఖమ్మంపాటి మల్లేశ్వరరావు, కిన్నెర యాకోబు, ఖమ్మంపాటి నాగేశ్వరరావు, వేల్పుల వరదయ్య, ఖమ్మం పార్టీ వెంకటేశ్వర్లు, చెరుకు మల్లి శేఖర్, నందిగం ప్రసాద్ పలువురు పాల్గొన్నారు.

# స్టాల్ ను సందర్శించిన బార్ అసోసియేషన్ అధ్యక్షులు,న్యాయవాదులు



**భూపాలపల్లి/మార్చి14(జర్నలిస్టు వార్త):** న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్ ను శుక్రవారం బార్ అసోసియేషన్ అధ్యక్షులు, న్యాయవాదులు సందర్శించారు. ఈ సందర్భంగా సందర్శించి జిల్లా న్యాయ సేవాధికారసంస్థ అందిస్తున్న ఉచిత న్యాయ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని వారు కోరారు. సందర్శించిన వారిలో కొడవటంచ దేవస్థానంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్ ను బార్ అసోసియేషన్ అధ్యక్షులు కూనూరు సురేష్ కుమార్, స్పెషల్ పి పి నిమ్మల విష్ణువర్ధన్ రావు, సీనియర్ న్యాయవాదులు పగడాల ఆనంద రావు, తోట పరమేశ్వర్, శ్రవణ్ రావు, రేగుల రాకేష్, భూక్య రమేష్ నాయక్ ఏ . రవికుమార్, వెంకటస్వామి మంగళపెల్లి శ్రీనివాస్, అంబాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రధాన న్యాయమూర్తికి హోలీ శుభాకాంక్షలు తెలిపిన న్యాయవాదులు



భూపాలపల్లి/మార్చి14(జర్నలిస్ట్ వార్త): జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి,న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పి . నారాయణ బాబు ని శుక్రవారం అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ నాయకులు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. కోర్టు సిబ్బంది, న్యాయవాదులు,ప్రజలందరు సుఖసంతోషాలతో సోదర భావంతో జీవించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. అనంతరం జిల్లా సీనియర్ సివిల్ జడ్జి,న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ కే.జయరాంరెడ్డిని, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీ ఎన్, రామచంద్ర రావు ని కలిసి వారు పండగ శుభాకాంక్షలు తెలిపారు. అడ్వొకేట్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కూనూరి సురేష్ కుమార్ , కార్యదర్శి బల్ల మహేందర్, న్యాయవాదులు ఆనందరావు , అశోక్ రెడ్డి, రావుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలభివృద్ధే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోంది

**- ఆశిరెడ్డిపల్లి లో వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే**

**- రాఘవాపూర్ లో లక్ష్మీనరసింహస్వామి వారి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎస్ఆర్**





టేకుమట్ల/మార్చి14(జర్నలిస్ట్ వార్త):
భూపాలపల్లి నియోజకవర్గం టేకుమట్ల మండలంలోని వివిధ గ్రామాలలో శుక్రవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పర్యటించారు. ఆయా గ్రామాలల్లో సుమారు రూ.95 లక్షలతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ముందుగా సుబ్బక్కపల్లి గ్రామంలో సీసీ రోడ్డు,సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం టేకుమట్ల, పంగిడిపల్లి, పెద్దంపల్లి, వెలిశాల, గరిమిళ్లపల్లి గ్రామాలల్లో ఎస్సీ కాలనీలల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే మారుమూల గ్రామాలు, పంచాయితీలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. ప్రజల ప్రతీ అవసరాన్ని తీర్చడమే ధ్వేయంగా ముందుకెళ్తున్నామని, సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్క పేద ప్రజలకు అందించేలా చూస్తానని ఎమ్మెల్యే అన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో ప్రజా ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేస్తుందని తెలిపారు. మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అనేక వినూత్న కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ఇందిరమ్మ రాజ్యం, ప్రజా ప్రభుత్వం వచ్చిన వెనువెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించిందని తెలిపారు. ఉచిత ప్రయాణమే కాకుండా ఆ బస్సులకు ఓనర్లుగా మహిళలను చేయడం ప్రజా ప్రభుత్వం చేపట్టిన విజయమని అన్నారు. ప్రతీ మహిళ ఆర్థికంగా ఎదగాలని, ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలని, అన్ని రంగాల్లో వారిని ముందంజలో ఉంచాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. ఉచిత ప్రయాణం నుంచి బస్సు ఓనర్లుగా మహిళలను మార్చిన ఏకైక ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని అన్నారు. ఈరోజు పదిమందికి ఉపాధి కల్పించే విధంగా మహిళలు ఎదిగారని అన్నారు. సదరు గుత్తేదారులు నాణ్యతతో కూడిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, నాణ్యతలో రాజీపడే ప్రసక్తే లేదని అన్నారు.

### ఆశిరెడ్డిపల్లి, రాఘవాపూర్ గ్రామాలల్లో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే.

టేకుమట్ల మండలంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనల పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆశిరెడ్డిపల్లి గ్రామంలో శ్రీ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ నిర్వాహకులు, అర్చకులు, కాంగ్రెస్ నేతలు, గ్రామస్తులు స్వాగతం పలికారు. ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రాఘవాపూర్ గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేంకటేశ్వరస్వామి, లక్ష్మీనరసింహస్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. వచ్చే బ్రహ్మోత్సవాల నాటికి రాఘవాపూర్ గ్రామంలోని పల్లె ప్రకృతి వనం నుండి లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయం వరకు రోడ్డు నిర్మాణం చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు అధికారులు తదితరులు ఉన్నారు.

# మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**





ఖమ్మం/మార్చి14(జర్నలిస్ట్ వార్త):
రైతులకు సాగునీరు అందించే మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.
ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ రైతులకు సాగునీరు అందించేందుకు మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేసుకున్నామని అన్నారు. మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులను వేగవంతంగా పూర్తి చేయాలని మంత్రి సంబంధిత అధికారులకు సూచించారు. ప్రాజెక్టు పనుల పురోగతి, ల్యాబ్, ప్రెజర్ మెయిన్స్, కంట్రోల్ ప్యానెల్స్, మోటార్ల ఏర్పాటు వంటి వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఈఈ, డిఈ లు జరుగుతున్న పనుల పురోగతిని మంత్రికి వివరించారు. మంచుకొండ ఎత్తిపోతల పథకానికి సంబంధించి మిగిలి ఉన్న ప్రెజర్ మెయిన్స్ పనులు మార్చి 25 లోపు పూర్తి చేస్తామని, మార్చి 17 నాటికి మొదటి స్లాబ్ నిర్మాణం అయిపోతుందని, ఆ తదుపరి నాగార్జున సాగర్ కాలువ నుంచి నీటిని తీసుకునేందుకు వీలుగా పనులు చేపడతామని అన్నారు. రైతులతో ఎటువంటి సమస్య లేకుండా సమన్వయం చేసుకుంటూ ఉండాలని, రైతుల పంటలకు నష్టం జరగకుండా పనులు వేగవంతం కావాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి వెంట నీటి పారుదల శాఖ ఈఈ అనన్య, డీఈఈ ఝాన్సీ, ఏఈఈ శ్రీరామ్, రాజీవ్ గాంధీ, ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



**గంపలగూడెం/మార్చి14(జర్నలిస్ట్ వార్త):**
మండల పరిధిలోని నెమలి వేణుగోపాల స్వామి వారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా శుక్రవారం తిరువూరు నియోజకవర్గ యాదవ సంక్షేమ సంఘం వారు ఏర్పాటుచేసిన మజ్జిగ పంపిణీ కార్యక్రమం ను నెమలి ఆలయ ఈవో ఎన్ సంధ్య చేతుల మీదుగా ప్రారంభించారు. కల్యాణోత్సవం సందర్భంగా భక్తుల సౌకర్యార్థం మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టిన యాదవ సంక్షేమ సంఘం పెద్దలకు వారు ప్రత్యేక అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో తిరువూరు నియోజకవర్గ యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షులు వాకదాని లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా నెమలి స్వామి వారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా భక్తుల సౌకర్యార్థం సంఘం ఆధ్వర్యంలో పగలు మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేస్తున్నామని, సాయంకాలం భక్తులకు పులిహోర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యాద సంఘం పెద్దలు నర్సింగ్ నాగరాజు, వాకధాని శ్రీనివాసరావు, ముత్తారావు, కూరాకుల మురళి తదితర సంఘ సభ్యులు ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.



# ఘనంగా హోలీ పండుగ వేడుకలు

పర్వతగిరి/మార్చి14(జర్నలిస్ట్ వార్త):
పర్వతగిరి మండల కేంద్రంతో పటు పలు గ్రామాల్లో శుక్రవారం హోలీ పర్వదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు చిన్నారులు యువత రంగులు చేత పట్టుకొని ఒకరికొకరు రంగులు చల్లుతూ సంబరాలు జరుపుకున్నారు. జ్ఞాపకంగా మిగిలిపోయేలా చల్లుకున్న రంగులతో ఫోటోలు దిగి సందడి చేశారు. సాయంత్రం వేళల్లో యువకులు విందు వినోదాల్లో మునిగితేలారు.



# విద్యార్థుల అక్రమ అరెస్టులను ఖండించాలి



**ధర్మసాగర్ మార్చి14( జర్నలిస్ట్ వార్త):** శాంతియుతంగా నిరసన చేపడుతున్న ఓయూ విద్యార్థులను అరెస్టు చేయించడం సరి అయినది కాదని గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి అన్నారు హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం సమీపంలో మెయిన్ రోడ్డు వద్ద ఎస్సీ వర్గీకరణ చేపట్టకుండానే ఉద్యోగ ఫలితాలను విడుదల చేయుట ను వ్యతిరేకిస్తూ మండల అధ్యక్షులు, సోంపెల్లి అన్వేష్ మాదిగ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు 6 వ రోజుకు చేరుకున్నాయి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ పాల్గొని మాట్లాడుతు ప్రజాస్వామ్యబద్ధంగా మాదిగ విద్యార్థులు ఉస్మానియా యూనివర్సిటీలో ప్రభుత్వ నియామకాలు ఫలితాలను నిలిపివేయాలని దీక్ష చేస్తున్న విద్యార్థులను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం ఇప్పటికైనా ఉద్యోగ నియామకా ఫలితాలను నిలిపివేసి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి మాదిగలకు న్యాయం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వన్ని సీఎం రేవంత్ రెడ్డి ని కోరుతున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పుట్ట ప్రశాంత్ మాదిగ, వికలాంగుల అధ్యక్షులు మండల అధ్యక్షులు మాచర్ల బాబు మాదిగ,గంగారపు సుమన్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు,ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి చిలుక రాజు మాదిగ,గంగారపు ప్రకాష్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల, నాయకులు గంగారపు ప్రభుదేవ్ మాదిగ విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏనుగు సత్యంబాబు జన్మదిన వేడుకలు



**కల్లూరు/మార్చి14(జర్నలిస్ట్ వార్త)::**మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏనుగు సత్యం బాబు జన్మదిన వేడుకలు శుక్రవారం కల్లూరు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ ముఖ్యఅధితిగా పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏనుగు సత్యం బాబు తుమ్మల యుగంధర్ ని శాలువ తో సత్కరించారు. ఈ సందర్భంగా సత్యం బాబుకి డాక్టర్ మట్ట దయానంద్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, లక్కినేని కృష్ణ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు,పాపబత్తిని నగేష్,కె వి ఆర్,బత్తుల రాము, పెద్దబోయిన శ్రీనివాసరావు,యాసా శ్రీకాంత్, నోటి కృష్ణా రెడ్డి,శివకుమార్ నాయక్, తోట సుబ్బారావు,మట్టా రామకృష్ణ,భైర్ల కాంతారావు,బొల్లేపోగు రవి,పసుపులేటి శ్రీనివాస రావు,రాచబోయిన శ్రీను, వంశీ నాయక్,భానోత్ పంతులు,కంభంపాటి పుల్లాచారి,నరుకుళ్ల సురేష్, పొన్నూరి వెంకటేశ్వర్లు మండల నాయకులు,గ్రామ నాయుకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏనుగు సత్యంబాబు జన్మదిన వేడుకలు



**కల్లూరు/మార్చి14(జర్నలిస్ట్ వార్త):** మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏనుగు సత్యం బాబు జన్మదిన వేడుకలు శుక్రవారం కల్లూరు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ ముఖ్యఅధితిగా పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏనుగు సత్యం బాబు తుమ్మల యుగంధర్ ని శాలువ తో సత్కరించారు. ఈ సందర్భంగా సత్యం బాబుకి డాక్టర్ మట్ట దయానంద్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, లక్కినేని కృష్ణ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు,పాపబత్తిని నగేష్,కె వి ఆర్,బత్తుల రాము, పెద్దబోయిన శ్రీనివాసరావు,యాసా శ్రీకాంత్, నోటి కృష్ణా రెడ్డి,శివకుమార్ నాయక్, తోట సుబ్బారావు,మట్టా రామకృష్ణ,భైర్ల కాంతారావు,బొల్లేపోగు రవి,పసుపులేటి శ్రీనివాస రావు,రాచబోయిన శ్రీను, వంశీ నాయక్,భానోత్ పంతులు,కంభంపాటి పుల్లాచారి,నరుకుళ్ల సురేష్, పొన్నూరి వెంకటేశ్వర్లు మండల నాయకులు,గ్రామ నాయుకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీతారామచంద్ర స్వామి కి మోదుగ పూలతో ప్రత్యేక అలంకరణ

గణపురం/మార్చి14(జర్నలిస్ట్ వార్త):
గణపురం మండల కేంద్రంలోని పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో హోలీ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం స్వామివారికి ఆలయ కమిటీ సభ్యులచే ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. పూజా కార్యక్రమంలో స్వామి వారికి మోదుగు పూలతో మల్లెపూలతో తులసీ దళాలతో మందార పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది ఆలయ కమిటీ అధ్యక్షులు మాట్లాడుతూ గణపురం శ్రీరామ భక్త మహాశయులకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు పూజా కార్యక్రమం అనంతరం ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ కమిటీ సభ్యులకు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు.



# అంబరాలంటిన హెూలీ సంబరాలు




**తల్లాడ/మార్చి14(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండల కేంద్రంలో గాంధీ నగర తండాలో హెూలీ పర్వాదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం సాంప్రదాయ బద్ధంగా హెూలీ నిర్వహించుకొన్నారు. ఈ సందర్భంగా తండా పెద్దలు మాట్లాడుతూ రసాయనిక రంగులు, ఆయిల్, బురద, కోడిగుడ్ల తో కాకుండా పూర్తి ఆరోగ్య వాతావరణం లో సహజసిద్ధమైన రంగులతో జరుపుకోవాలని ప్రతీ ఒక్కరిని ఆప్యాయ్యత తో పలకరిస్తూ రంగులు చల్లుతూ హెూలీ శుభాకాంక్షలు చెప్పాలని తెలిపారు. రసాయనిక రంగులు, ఆయిల్ లాంటి వాటి వల్ల చర్మ వ్యాదులు, కంటి, చెవి, ముక్కు, శ్వాస సంబంధిత వ్యాదులు లాంటి వివిధ రకాల ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉంటుందని తెలిపారు. ఎలాంటి భేదలు లేకుండా అందరూ కలిసి జరుపుకునే పండగ హెూలీ అని అన్నారు. హెూలీ కి సంబంధించిన పాటల పై నాట్యం చేస్తూ ఆనందంగా జరుపుకొన్నారు. ఈ కార్యక్రమం లో బంగారి, తులసి, నాగమణి, విజయ, బిందు, లక్ష్మి, నిరోషా, తదితరులు పాల్గొన్నారు.

# చేపల వేటకు వెళ్ళి మత్స్యకారుడు మృతి




**రాయపర్తి/మార్చి14(జర్నలిస్ట్ వార్త):** చేపల వేటకు వెళ్లి మత్స్యకారుడు మృతి చెందిన సంఘటన గురువారం మండలంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.స్థానికులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మైలారం గ్రామానికి చెందిన బాధ వెంకన్న(39) గ్రామంలోని మారమ్మ కుంటలో మత్స్యకారులతో కలిసి చేపల వేటకు వెళ్ళాడు.తనతో పాటు వెళ్లిన మత్స్యకారులు ఇంటికి చేరారు.వెంకన్న ఎంతకీ ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు మత్స్యకారులతో కలిసి కుంటలో గాలింపు చర్యలు చేపట్టగా వెంకన్న వలలో చిక్కుకొని మృతి చెందాడు.శుక్రవారం హెూలీ పండుగ రోజు వెంకన్న మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు.మృతుని భార్య అనిత ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

# చెడుపై మంచి సాధించిన విజయమే హెూలీ.




సత్తుపల్లి/మార్చి14(జర్నలిస్ట్ వార్త): చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక హెూలీ పంగ హెూలీ పండుగ పురస్కరించుకొని శుక్రవారం విశ్వశాంతి విద్యాలయంలో విద్యార్థులు హెూలీ సందడి చేశారు. ఒకరికొకరు హెూలీ శుభాకాంక్షలు తెలుపుతూ స్నేహితులతో కలిసి ఉత్సాహంగా రంగులతో ఆడుకున్నారు. రంగులు చల్లుకోవడం ద్వారా ఐక్యత, సోదర భావం చాటుకున్నారు. విశ్వశాంతి ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ రంగుల పండుగ హెూలీ ప్రజలను ఏకం చూస్తుందన్నారు. హెూలీ పండుగ విశిష్టతను వివరించారు. హిరణ్య కశ్యపు అనే రాక్షస రాజు బ్రహ్మ దేవుని వరం చేత దృష్ట అహంకారిగా మారి తన కుమారుడు ప్రహ్లాదుడుతో సహా ప్రజలను హింసించిన తీరును వివరించారు.

# 24 గంటల్లో నిందితున్ని పట్టుకున్న కానిస్టేబుల్

### - అభినందించిన నర్సంపేట ఏసిపి కిరణ్ కుమార్



చెన్నారావుపేట/మార్చి14 (జర్నలిస్ట్ వార్త): మండలంలోని టీకే తండా శివారులోని ఇందియా తండాలో బుధవారం రాత్రి దొంగతనం జరిగింది. తండాకు చెందిన బోడ బుజ్జి అనే మహిళ బుధవారం హనుమకొండలోని తన కూతురి ఇంటికి తాళం వేసి వెళ్లగా ఇదే అదునుగా భావించి బుధవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళం పగలగొట్టి దొంగతనానికి పాల్పడ్డారు. ఇంట్లో ఉన్న 20 తులాల వెండి ఆభరణాలు, అర్ధ తులం బంగారం కమ్మలు, 70 వేల రూపాయల నగదు ఎత్తుకెళ్లారు. గురువారం బాధితురాలు బుజ్జి చెన్నారావుపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా చేశారు. కేసు నమోదు చేసుకున్న ఎస్సై రాజేష్ రెడ్డి తన సిబ్బందితో కలిసి విచారణ నిర్వహించారు. చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులు 24 గంటల్లో నిందితున్ని పట్టుకుని, దొంగతనం చేసిన వస్తువులను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. దొంగతనం కేసులో నిందితున్ని పట్టుకోవడంలో ముఖ్యపాత్ర వహించిన విజయ్ కుమార్ అనే కానిస్టేబుల్ ని నెక్కొండ సిఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నర్సంపేట ఏసీపి కిరణ్ కుమార్ శాలువాతో ఘనంగా సన్మానించి, అభినందించారు.

# ఎస్సారెస్పీ కాలువలో పడి వృద్ధురాలి మృతి

**పర్వతగిరి/మార్చి14,(జర్నలిస్ట్ వార్త):** బట్టలు ఉతకడానికి వెళ్లి ప్రమాదవశాత్తు ఎస్సారెస్పీ కెనాల్ కాలువలో జారిపడి వృద్ధిరాలు ప్రాణాలు కోల్పోయిన ఘటన పర్వతగిరి మండలం హాట్యతండాలో చోటు చేసుకుంది. శుక్రవారం ఎస్సై ప్రవీణ్ తెలిపిన వివరాల ప్రకారం బాధావత్ నేజీ (78) గురువారం బట్టలు ఉతకడానికి తండాలో ఉన్న ఎస్సారెస్పీ కాలువ వద్దకు వెళ్ళింది. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు జారిపడి కాలువలో కొట్టుకుపోయింది. శుక్రవారం బొల్లికొండ తండా నెక్కొండ మండలం ఎస్సారెస్పీ కెనాల్ కాలువలో పైకి తేలి కనిపించింది. మృతురాలి కుమారుడు బాదావత్ చంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

# బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో సాంప్రదాయ బద్ధంగా హెూళీ వేడుకలు

బోథ్/మార్చి14(జర్నలిస్ట్ వార్త):
హెూలీ పర్వాదినాన్ని పురస్కరించుకొని బోథ్ పట్టణం లో విశ్వ హిందూ పరిషద్, బజరంగ్ దళ్ ఒక రోజు ముందే హెూలీ పర్వాదినాన్ని సాంప్రదాయ బద్ధంగా నిర్వహించాలని సోషల్ మీడియా ద్వారా శుక్రవారం పిలుపునిచ్చాయి. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషద్ జిల్లా సహకార్య దర్శి పాలిక్ రమేష్ మాట్లాడుతూ హెూలీ నీ మత్తు పదార్థలకు దూరంగా ఉండి జరుపుకోవాలని, రసాయనిక రంగులు, ఆయిల్, బురద, కోడిగుడ్ల తో కాకుండా పూర్తి ఆరోగ్య వాతావరణం లో సహజసిద్ధమైన రంగులతో జరుపుకోవాలని ప్రతీ ఒక్కరిని ఆప్యాయ్యత తో పలకరిస్తూ రంగులు చల్లుతూ హెూలీ శుభాకాంక్షలు చెప్పాలని తెలిపారు. రసాయనిక రంగులు, ఆయిల్ లాంటి వాటి వల్ల చర్మ వ్యాదులు, కంటి, చెవి, ముక్కు, శ్వాస సంబంధిత వ్యాదులు లాంటి వివిధ



రకాల ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉంటుందని, ఎలాంటి భేదలు లేకుండా అందరూ కలిసి జరుపుకునే పండగ హెూలీ అన్నారు.నేడు బోథ్ హనుమాన్ వాడ లోని శ్రీ పంచముఖి ఆంజనేయ స్వామీ వారి ఆలయం వద్ద నుండి పెద్ద గుంపు గా బయలుదేరి బోథ్ పట్టణ పుర వీధుల గుండా హెూలీ కి సంబంధించిన పాటల పై నాట్యం చేస్తూ ప్రతీ ఒక్కరికి రంగులు చల్లుతూ జయ్ శ్రీ రామ్ అని చెప్పి పండగ శుభాకాంక్షలు చెప్పడం ఊరి ప్రజలని ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమం లో విశ్వ హిందూ పరిషద్ జిల్లా సహ కార్యదర్శి పాలిక్ రమేష్, కార్యకర్తలు కూన రాము, గంగాజీ నిఖిల్ పాటిల్, మంచికుంత సంతోష్, బిట్లింగ్ సిద్ధూ, కుమార్ లలన్, లోసరం రాజ శేఖర్, బీజేపీ కార్యకర్త జక్కుల వెంకటేష్, వివిధ హిందూ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# నీతి,నిజాయితీ లేని రాజకీయ నాయకులు కడియం

### - గోబెల్స్ ప్రచారానికి గురువు ఎమ్మెల్యే శ్రీహరి

### - బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బస్వాగాని శ్రీనివాస్ గౌడ్




**లింగాలఘణపురం/మార్చి14(జర్నలిస్ట్ వార్త):** స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అబద్ధాలను ప్రచారం చేయడంలో దిట్టని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బస్వాగాని శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. శుక్రవారం బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశమైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీతి నిజాయితీ పరుదినట్టు, సత్య హరిచంద్ర ప్రసాద్ తమ్ముడులా మాట్లాడిన వారికి నైతిక విలువలు ఉంటే బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల, శ్రమ ఫలితంతోనే, బీఆర్ఎస్ లో పార్టీలో ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆయన పార్టీని విమర్శించడం సరికాదని హెచ్చరించారు. ఒకవేళ ఆయనకు దమ్ము ఉంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, ప్రజా క్షేత్రంలోకి వస్తె తేల్చుకుందామని సవాలు విసిరారు. మండలంలో రైతులకు సాగునీరు అందిస్తున్నట్లు, ఆడుతున్న డ్రామా ప్రతి ఒక్క రైతుకు గమనిస్తున్నాడని హెచ్చరించారు, పోలిమేర గ్రామాల రైతుల మధ్య నీళ్ల పంచాయతీ పెట్టించిన చరిత్ర తనకు దక్కుతుందని చెప్పారు. ప్రస్తుతం 15 నెలల సమయం గడిచిపోయింది. ఇప్పటివరకు స్టేషన్ ఘనపూర్ మండలంలో ఏ అభివృద్ధి పని చేసిన దాఖలాలు లేవన్నారు. తట్టెడు మట్టి తీసిన పాపాన పోలేదన్నారు. ఈ చివరి రాజకీయం పదవుల కోసం, అనుభవిస్తున్న, కడియం శ్రీహరి, ప్రతిపక్షాలపై చౌకబార్ విమర్శలు చేస్తే, ఆశీర్వదించి, అవకాశం కల్పించిన ప్రజలే బుద్ధి చెప్తారని హెచ్చరించ్చారు. మొన్నటి వరకు పదవుల కోసమని బీఆర్ఎస్ గూటి కింద బ్రతికిన బ్రతికిన ఆయన మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్, గండి యాదగిరి, మాజీ మండల అధ్యక్షులు, ఏదునూరి వీరన్న, మాజీ వైస్ ఎంపీపీ, చౌదర్పల్లి శేఖర్, నల్ల రాహుల్, కరుణకర్, బాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నిరసనల హెూరు

### జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేయడంపై
### రాష్ట్రవ్యాప్తంగా వెల్లువెత్తిన నిరసనలు
### పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్
### పిలుపు మేరకు ఆందోళనలబాట
### అనేకచోట్ల కాంగ్రెస్ ప్రభుత్వ
### దిష్టిబొమ్మల దహనం
### కెసిఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన రేవంత్‌పై ఫిర్యాదులు



హైదరాబాద్:మార్చి14(జర్నలిస్టు వార్త):
బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని శాసనసభ నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం సస్పెండ్ చేయడంపై రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నాయి. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఆదిలాబాద్ టూ ఆలంపూర్ తెలంగాణ వ్యాప్తంగా బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మలను తగులబెట్టారు. ప్రభుత్వ దమనకాండకు వ్యతిరేకంగా నినదించారు. జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ అప్రజాస్వామికమన్నారు. ప్రజాసమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తున్న బీఆర్ఎస్ గొంతు నొక్కేందుకే సిఎం రేవంత్ రెడ్డి సస్పెన్షన్లను ఆయుధంగా మలుచుకున్నారని బిఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. ప్రజాస్వామ్య విలువలకు ప్రతిరూపమైన అసెంబ్లీని తన నియంతృత్వ పోకడలతో రేవంత్ రెడ్డి భ్రష్టుపట్టించారని విరుచుకుపడ్డారు. అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచినా చెప్పుకోవడానికి ఒక్క మంచి పని కూడా చేయని రేవంత్ రెడ్డి, తన చేతకానితనం బయటపడొద్దనే అసెంబ్లీలో బీఆర్ఎస్ నాయకులపై కుట్ర చేస్తున్నారని ఆరోపించారు.
అసెంబ్లీలో తమ గొంతు నొక్కితే ప్రజా కోర్టులో తేల్చుకుంటామన్నారు. పార్టీ పిలుపు మేరకు తెలంగాణ గ్రామ గ్రామాన సమరోత్సాహంతో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వాన్ని ఎండగట్టిన కార్యకర్తలు, నాయకులకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రాన్ని పాలిస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుందని, శాసనసభ బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు శాసనసభ నుంచి మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డిని సస్పెన్షన్ చేయడం కక్షపూరితమైన చర్య అని బిఆర్ఎస్ ఎల్లారెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు జలంధర్‌రెడ్డి ఆరోపించారు. తెలంగాణ తల్లి ప్రాంగణ ఎదుట ప్రధాన రహదారిపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను బొమ్మను దహనం చేశారు. ప్రజల తరపున శాసనసభలో ప్రశ్నిస్తున్న ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేయడం పట్ల నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరసన తెలిపారు. ఆరు గ్యారెంటీలు, హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభు త్వం 15 నెలలుగా ప్రజల తరపున పోరాటం చేస్తున్న, ప్రశ్నిస్తున్న బిఆర్ఎస్ పార్టీ నేతలపై, జర్నలిస్టులపై కేసులు పెడుతూ ప్రశ్నించే గొంతులను నొక్కుతుందని, జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన చేపట్టారు. ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేసినందుకు, కాంగ్రెస్ పార్టీ అప్రజాస్వామిక వైఖరికి వ్యతిరేకంగా గద్వాల నియోజకవర్గం పార్టీ నాయకులు బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో గద్వాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన చేపట్టారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసే కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకున్నారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి పార్టీ నాయకులతో కలిసి బాసు హనుమంతు నాయుడు పూలమాల వేసి నివాళు లర్పించారు. వనపర్తి జిల్లాలోని అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలో శు క్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను బిఆర్ఎస్ నాయకులు దగ్ధం చేశారు. హెూలీ సంబ రాల మాటున బిఆర్ఎస్ నేతలు గుట్టు చప్పుడు కాకుండా అంబేద్కర్ విగ్రహం వద్ద రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయడంతో పోలీసులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**కరీంనగర్‌లో ఉద్రిక్తత**

బీఆర్ఎస్ నగర శాఖ తెలంగాణ చౌక్‌లో చేపట్టిన ప్రభుత్వ దిష్టి బొమ్మ దహన కార్యక్రమం స్వల్ప ఉద్రిక్తతకు దారి తీసింది. తెలంగాణ చౌక్‌లో ప్రభుత్వ దిష్టి బొమ్మను బీఆర్ఎస్ నేతలు దహనం చేయబోగా పోలీసులు అడ్డుకున్నారు. బీఆర్ఎస్ నేతల చేతుల్లోంచి దిష్టి బొమ్మను పోలీసులు లాగేందుకు యత్నించగా ఇరువర్గాలు మధ్య స్వల్ప తోపులాట జరిగింది. ఎట్టకేలకు పోలీసులు దిష్టి బొమ్మను లాక్కొని వాహనంలో తరలించారు. ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి సస్పెన్షన్ ప్రజాస్వామ్య విరుద్ధమని నేతలు తెలిపారు. ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేయకుండా అడ్డుకున్న పోలీసుల తీరుపై బీఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్‌కుమార్ గౌడ్, మైనార్టీ అధ్యక్షుడు మీర్ శౌకత్ ఆలీ తదితరులు పాల్గొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలపై ప్రశ్నిస్తే సస్పెండ్ చేయడం ఏంటి అని బీఆర్ఎస్ పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్ ప్రశ్నించారు. పట్టణంలోని బస్టాండ్ చౌరస్తాలో బీఆర్ఎస్ ఇంచార్జి దాసరి మనోహర్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని బీఆర్ఎస్ చెన్నూరు నియోజకవర్గం ఇంచార్జి డాక్టర్ రాజా రమేష్ విమర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వరెడ్డి సస్పెన్షన్‌పై నిరసన వ్యక్తం చేస్తూ శు క్రవారం స్థానిక రాజీవ్ చౌక్‌లో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.

# మనం నిలబడ్డాం... బలపడ్డాం





## పవన్ కల్యాణ్ ఆవేశపూరిత ప్రసంగం

**మనం నిలదొక్కుకోవడమే కాదు...**

**నాలుగు దశాబ్దాల టీడీపీని కూడా నిలబెట్టాం: పవన్ కల్యాణ్**

**జనసేన 12వ ఆవిర్భావ సభ**

**పిఠాపురం నియోజకవర్గం చిత్రాడ వద్ద జయకేతనం సభ**

**పవన్ ను ఇబ్బందులకు గురిచేసిన ఆ రోజులు మర్చిపోలేం: నాదెండ్ల**



**పిఠాపురం మార్చి14(జర్నలిస్టు వార్త):** జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభ కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో చిత్రాడ వద్ద నిర్వహించారు. ఈ సభలో జనసేనాని, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఉద్వేగభరితంగా ప్రసంగించారు. 2014లో అన్నీ తానై పార్టీ పెట్టానని, అనేక కష్టాలను ఎదుర్కొని ప్రస్థానం కొనసాగించానని వెల్లడించారు. 2019లో ఎన్నికల్లో పోటీ చేశామని... ఓడిపోయినా అడుగు ముందుకే వేశామని అన్నారు.

“మనం నిలబడ్డాం... పార్టీని నిలబెట్టాం. మనం నిలదొక్కుకున్నాం... మనం నిలదొక్కుకోవడమే కాకుండా నాలుగు దశాబ్దాల టీడీపీని కూడా నిలబెట్టాం. మనం 2019లో ఓడినప్పుడు మీసాలు మెలేశారు, జబ్బలు చరిచారు, తొడలు కొట్టారు, మన ఆడపడుచులను అవమానించారు, ప్రజలను నిరంతరం హింసించారు. ఇదేం న్యాయం అని మన జనసైనికులు, వీరమహిళలు అడిగితే, గొంతెత్తితే వాళ్లపై కేసులు పెట్టారు, జైళ్లలో పెట్టారు. నాలుగు దశాబ్దాల అనుభవం ఉన్న టీడీపీ నాయకుడ్ని అక్రమ కేసుల్లో జైల్లో బంధించారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను, వారి సీనియర్ నేతలను రోడ్డు మీదికి రావాలంటే భయపడేలా చేశారు. ఇక నాలాంటి వాడ్ని అయితే వారు తిట్టని తిట్టు లేదు, చేయని అవమానం లేదు, చేయని కుట్ర లేదు. అసెంబ్లీ గేటు కూడా తాకలేవు అని ఛాలెంజ్ చేసి చరిచిన ఆ తొడలను బద్దలు కొట్టాం. ఏపీ అసెంబ్లీలో 21 మంది ఎమ్మెల్యేలతోటి, పార్లమెంటులో ఇద్దరు ఎంపీలతోటి అడుగుపెట్టాం. దేశం అంతా తలతిప్పి చూసేలా 100 శాతం స్ట్రయిక్ రేట్ తో విజయం సాధించాం... ఇవాళ జయకేతనం ఎగరేస్తున్నాం.... జై జనసేన” అంటూ పవన్ ప్రసంగించారు.జనసేన ఎప్పుడూ ఒకేలా ఉందని ఉద్ఘాటనజనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభ పిఠాపురం మండలంలోని చిత్రాడ వద్ద ఏర్పాటు చేశారు. జయకేతనం పేరిట ఏర్పాటు చేసిన ఈ భారీ సభకు లక్షలాదిగా జనసైనికులు, వీరమహిళలు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రసంగించారు. నాడు మన నాయకుడు పవన్ ను అనేక ఇబ్బందులకు గురిచేశారని, ఆ రోజులను మర్చిపోలేమని అన్నారు. కష్ట సమయంలో... ఆర్థికంగా నిలబడలేని వ్యక్తులు కూడా పార్టీ కోసం నిలబడ్డారని నాదెండ్ల పేర్కొన్నారు. తనతో పాటు నిలబడిన ప్రతి ఒక్కరినీ పవన్ గౌరవించారని వెల్లడించారు. జనసేన ఎప్పుడూ ప్రజల పక్షాన నిలబడిందని గుర్తుచేశారు. ఇవాళ జనసేన పార్టీలో 12.32 లక్షల మంది క్రియాశీలక సభ్యులు ఉన్నారని నాదెండ్ల తెలిపారు. ఎంతో కష్టమైన ప్రస్థానంలో, అనేక అవమానాలు ఎదుర్కొని ఈ స్థాయికి చేరుకున్నామని వివరించారు. నాడు రాజమండ్రిలో లాంగ్ మార్చ్ కార్యక్రమం నిర్వహించినప్పుడు... ఎక్కడ్నించి వచ్చారో కానీ లక్షల మంది జనం వచ్చి పవన్ కు అండగా నిలబడ్డారని పేర్కొన్నారు.

“జనసేన పార్టీ ఎప్పుడూ ఒకేలా ఉంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక విధంగా, అధికారంలో ఉన్నప్పుడు మరో విధంగా లేము. 2019లో జనసేనకు భవిష్యత్తు ఉందా అనే సందర్భంలోనూ కార్మికులకు భరోసా ఇచ్చాం. విలువలతో కూడిన రాజకీయం చేశారు కాబట్టే పవన్ ను ప్రజలు నమ్మారు. హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేట్ అదేమీ టెక్నికల్ ఫిగర్ కాదు, స్టాటిస్టికల్ పాయింట్ అంతకన్నా కాదు... అది పవన్ పై ప్రజల్లో ఉన్న నమ్మకానికి నిదర్శనం.

కూటమి ప్రభుత్వం అన్నాక కొన్ని ఇబ్బందులు, కష్టాలు ఉంటాయి... కానీ మనకు బాధ్యత కూడా పెరిగింది. ఇతర పార్టీలకన్నా మన నాయకుడికి, మన నేతలకు, మన జనసైనికులకు ఎక్కువ బాధ్యత ఉంటుంది. ప్రతిపక్ష ఓటు చీలనివ్వను అని ఆ రోజు ఆయన ఇప్పటం గ్రామంలో ప్రతిజ్ఞ చేశారు. దానికి అనుగుణంగా మనం కష్టపడి పనిచేశాం.

దయచేసి పార్టీ శ్రేణులు చిన్న చిన్న విషయాలకు గొడవపడొద్దు. మన కూటమి ప్రభుత్వంలో టీడీపీ, జనసేన, బీజేపీ మూడు పార్టీలు కలిసి ముందుకెళ్లాలి. గత ప్రభుత్వ ఐదేళ్లలో పాలనలో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది. ఇంత ఆర్థిక నష్టం ఎప్పుడూ జరగలేదు. ఇలాంటి కష్ట సమయంలో మీరు తోడుగా ఉండాలి” అని నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు.

---

## తెలంగాణ ప్రజాప్రతినిధులను అవమానిస్తున్న టిటిడి

**సిఫారసు లేఖలను అంగీకరించకపోవడం దుర్మార్గం**

**టిటిడితో ఇక తాడోపేడో తేల్చుకుంటాం**

**బిజెపి ఎంపి రఘునందన్ రావు హెచ్చరిక**



**తిరుమల,మార్చి14(జర్నలిస్టు వార్త):** తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అనుమతించకపోతే, రాష్ట్రంలోని అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు కలిసి తిరుమలలో టీటీడీ అధికారులతో తేల్చుకుంటామని మెదక్ ఎంపీ, బీజేపీ నేత రఘునందన్ రావు హెచ్చరించారు. ఇది తెలంగాణ ప్రాజప్రతినిధులను అవమానించడమేనని అన్నారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖల ద్వారా భక్తులకు దర్శన అవకాశం కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన డిమాండ్ చేశారు. శుక్రవారం తిరుమల శ్రీవారిని వీఐపీ బ్రేక్ దర్శనం ద్వారా దర్శించుకున్న అనంతరం మీడియాతో మాట్లాడిన రఘునందన్ రావు, వేసవి సెలవుల్లో అధిక సంఖ్యలో భక్తులు తిరుమలకు వచ్చేందున, తమ సిఫార్సు లేఖల ద్వారా వీరికి దర్శన అవకాశాన్ని కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. టీటీడీ బోర్డు ఇప్పటికే ఫిబ్రవరి 1వ తేదీ నుంచి తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను ఆమోదిస్తామని ప్రకటించిందని గుర్తు చేశారు. అంతేకాకుండా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 294 మంది ఎమ్మెల్యేల సిఫార్సు లేఖలను అంగీకరించిన టీటీడీ, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎమ్మెల్యేలకే ఈ సదుపాయాన్ని పరిమితం చేయడం అన్యాయం అని అన్నారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలను సమానత్వంతో అంగీకరించాలని, ఎలాంటి వివక్ష చూపకూడదని కోరారు. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు స్వయంగా జోక్యం చేసుకుని, తెలంగాణ ప్రజాప్రతినిధులకు కూడా ఆంధ్రప్రదేశ్ ప్రజాప్రతినిధులతో సమానంగా ప్రాధాన్యత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

## వెంకటపాలెంలో శ్రీనివాస కల్యాణం...

**సీఎం చంద్రబాబును ఆహ్వానించిన బీఆర్ నాయుడు**



**అమరావతిమార్చి14(జర్నలిస్టు వార్త):** తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) చైర్మన్ బీఆర్ నాయుడు ఉండవల్లిలో ముఖ్యమంత్రి చంద్రబాబును ఆహ్వానించారు. రేపు (మార్చి 15) అమరావతిలోని వెంకటపాలెంలో జరగనున్న శ్రీనివాస కల్యాణం కార్యక్రమానికి రావాలంటూ సీఎంను ఆహ్వానించారు. ఈ మేరకు ఆయనకు ఆహ్వాన పత్రిక అందజేశారు. అంతేగాకుండా, సీఎం చంద్రబాబుకు స్వామివారి ప్రసాదం అందజేశారు. వెంకటపాలెంలో నిర్వహిస్తున్న శ్రీనివాస కల్యాణం ఏర్పాట్ల గురించి బీఆర్ నాయుడు సీఎం చంద్రబాబుకు వివరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని చైర్మన్ బీఆర్ నాయుడుకు, టీటీడీ బోర్డు సభ్యులకు సూచించారు. కాగా, చంద్రబాబును కలిసిన వారిలో టీటీడీ పాలకమండలి సభ్యులు, టీటీడీ ఈవో, జేఈవో కూడా ఉన్నారు.

## జనసేన ఆవిర్భావ దినోత్సవం

**శుభాకాంక్షలు తెలిపిన బాబు, లోకేశ్**



**అమరావతిమార్చి14(జర్నలిస్టు వార్త):** జన’సేవా’ నిబద్ధత, విలువలతో కూడిన రాజకీయాలకు ప్రతీకగా కొనసాగుతోన్న జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెదేపా అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ అధినేత పవన్ కల్యాణ్, పార్టీ ముఖ్య నాయకులకు, జనసైనికులకు సామాజిక మాధ్యమం ’ఎక్స్’ వేదికగా హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పవన్‌తో కలిసి ఉన్న ఫొటోను చంద్రబాబు షేర్ చేశారు. ‘జనసేన 12వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పవన్ కల్యాణ్ అన్నకు అభినందనలు. జనసేన నాయకులు, కార్యకర్తలకు హృదయపూర్వక శుభాకాంక్షలు. ఏపీ ఆర్థిక, సామాజిక వృద్ధికి జనసేన నిబద్ధత ప్రశంసనీయం. రాష్ట్ర పురోగతి, శ్రేయస్సులో జనసేనపాత్ర అందరికీ ఉజ్వల భవిష్యత్తును ప్రేరేపిస్తుంది‘ అని ఐటీ, విద్య, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ట్వీట్ చేశారు. కాకినాడ జిల్లా పిఠాపురం మండలంలోని చిత్రాడలో ఏర్పాటు చేసిన జనసేన ఆవిర్భావ సభకు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ, విదేశాల నుంచి జనసైనికులు తరలి వచ్చారు. దీంతో పిఠాపురం పరిసర ప్రాంతాలు జనసంద్రంగా మారాయి.

## గిన్నిస్ రికార్డు సాధించిన కరాటే మాస్టర్ రేవంత్

**- అభినందించిన తిరువూరు ఎమ్మెల్యే శ్రీనివాసరావు**



**తిరువూరు/మార్చి14(జర్నలిస్ట్ వార్త):** గిన్నిస్ రికార్డు సాధించిన కరాటే మాస్టర్ మరకాల రేవంత్ కి శుక్రవారం ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం శాసన సభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు అభినందనలు తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద కరాటే పాఠాలను చెన్నైలోని వరల్డ్ కరాటే మాస్టర్స్ అసోసియేషన్ డబ్ల్యూకెఎంఏ ప్రపంచ గిన్నిస్ రికార్డు న్యాయనిర్ణేత రిషినాథ్ చేతుల మీదుగా పొందారు. తిరువూరు సభ్యులు మధిర రోడ్డుకి చెందిన మరకాల రేవంత్ కుమార్ సారథ్యంలో రేవంత్ డిఫెన్స్ స్కూల్ విద్యార్థులు బౌద్ధ ప్రపంచ రికార్డు మార్షల్ ఆర్ట్స్ లో గెలుపొందారు .ఈ సంధర్భంగా వరల్డ్ కరాటే మాస్టర్స్ అసోసియేషన్ (డబ్ల్యూకెఎంఏ) ప్రెసిడెంట్ ఎస్. బాల మురుగన్ అందజేశారు. అనంతరం తిరువూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎంతో క్రమశిక్షణతో ఆత్మరక్షణ విద్యను అందిస్తున్న రేవంత్ పట్టుదల కలిగిన వారు అన్నారు. ఆయన సాధించిన విజయాలు మరెన్నో తిరువూరు నియోజకవర్గానికి తీసుకురావాలని ఆకాంక్షించారు. పాఠశాల విద్యార్థులకు చదువుతో పాటు ఇలాంటి ఆత్మరక్షణ విద్యలు ఎంతో అవసరమని తెలిపారు. ప్రతీ ఒక్క తల్లిదండ్రులకు తమ పిల్లలను అలా తయారు అయ్యేలా కృషి చేయాలని సూచించారు.

# సంక్షేమ పథకాల్లో ఎక్కడా వివక్ష లేదు

**పిఎం సూర్యఘర్‌పై విస్తృత ప్రచారం చేయాలి**

**పార్టీ శ్రేణులకు చంద్రబాబు దిశానిర్దేశం**



**అమరావతిమార్చి14(జర్నలిస్టు వార్త):** ఏ స్థాయిలో కూడా వైసీపీ నేతలతో సంబంధాలు పెట్టుకోకూడదని స్పష్టం పార్టీ నేతలకు చంద్రబాబ నాయుడు మరోమారు స్పష్టం చేశారు. నేను ఈ విషయాన్ని చెప్తే వైసీపీకి ఓటు వేసిన వారికి పథకాలు ఇవ్వొద్దని చెప్పినట్లు ఆ పార్టీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్న ఆయన.. సంక్షేమ కార్యక్రమాల అమల్లో వివక్ష ఉండదు.. పార్టీలకు అతీతంగా పథకాలు అందజేస్తున్నాం.. సంక్షేమ పథకాలు వేరు, రాజకీయ పరమైన సంబంధాలు వేరన్నారు. వైసీపీ వారిని దరిచేరనివ్వొద్దని సూచించారు.. మరోవైపు, నామినేటెడ్ పదవుల భర్తీకి కసరత్తు చేస్తున్నాం. పేర్లను సిఫారసు చేయకుండా కొంతమంది నేతలు ఆలస్యం చేస్తున్నారని.. వీలైనంత త్వరగా పార్టీ కోసం కష్టపడిన వారి వివరాలను నామినేటెడ్ పదువుల కోసం అందించాలి. సరైన వ్యక్తులను సరైన పదవుల్లో నియమిస్తాం.. రాష్ట్రం వ్యాప్తంగా 21 ప్రధాన దేవాలయాలకు ఛైర్మన్‌లను నియమిస్తాం అని అన్నారు.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు, నేతలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.. ఈ సందర్భంగా కీలక ఆదేశాలు జారీ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం.. పాలనలో స్పష్టమైన మార్పులు కనిపిస్తున్నాయన్న ఆయన.. జిల్లాల్లో ఇంఛార్జ్ మంత్రులు తప్పనిసరిగా పర్యటించాలని స్పష్టం చేశారు.. అభివృద్ధి, ప్రభుత్వ కార్యక్రమాలపై అధికారులతో సమీక్షలు నిర్వహించాలి. జిల్లాలకు వెళ్లే సమయంలో ఆయా జిల్లా కో-ఆర్డినేటర్‌లు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు మంత్రులు సమాచారం అందించాలి. గ్రూపు రాజకీయాలకు ఎక్కడా తావు ఇవ్వకూడదు. జిల్లా ఇంఛార్జ్ మంత్రులు వారి జిల్లాల్లో ఫోకస్ పెట్టాలి. పర్యటనల సంఖ్య పెరగాలి. కార్యకర్తలు, నాయకులతో మమేకమవ్వడంతోపాటు జిల్లా పార్టీ కార్యాలయానికి తప్పకుండా వెళ్లాలని ఆదేశించారు.నామినేటెడ్ పదవుల కోసం 60 వేల దరఖాస్తులు వచ్చాయి.. అన్నింటినీ నిశితంగా పరిశీలిస్తున్నాం. పదవులు తీసుకున్నట్లు కాదు? ఎన్నికల్లో ప్రభావం చూపించాలని సూచించారు. మొదటిసారే పదవులు రాలేదని అనుకోవద్దు? రెండేళ్ల పదవీకాలం ముగిసిన తర్వాత మిగిలినవారికి అవకాశాలు కల్పిస్తామన్న ఆయన.. ఇప్పటికే పదవులు తీసుకున్న వారి ప్రతిభను పర్యవేక్షిస్తున్నాం అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎంత జాగ్రత్తగా ఉన్నామో ఇప్పుడూ అంతే హుందాగా వ్యవహరించాలి. ప్రజలకు ఆమోదయోగ్యమైన పరిపాలన మనం అందించాలి. సోలార్ విద్యుత్‌ను ప్రోత్సహించడం మన విధానం. పీఎం సూర్యఘర్ పథకాన్ని ప్రతి గ్రామంలో అమలు చేసేందుకు ఎమ్మెల్యేలు, నేతలు చొరవ తీసుకోవాలి. 2 కిలోవాట్‌ల రూఫ్‌టాప్ ఏర్పాటు చేసుకునే బీసీలకు రూ.20 వేల సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం తరపున అదనంగా అందిస్తాం. కేంద్రం ఇచ్చే రాయితీతో కలిపి బీసీలకు రూ.80 వేల మేర రాయితీ వస్తుంది. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా ఏర్పాటు చేస్తాం. ఒక్కో నియోజకవర్గంలో కనీసం 10 వేల రూఫ్‌టాప్‌ల ఏర్పాటే లక్ష్యం పెట్టుకోవాలన్నారు..

ప్రతి ఎమ్మెల్యే అసెంబ్లీలో, ఎంపీలు పార్లమెంట్‌లో మీ నియోజకవర్గ సమస్యలను లేవనెత్తి సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలి. మూడు పార్టీల నేతలను, కార్యకర్తలను కలుపుకుని ప్రజాప్రతినిధులు ముందుకెళ్లాలని సూచించారు. పాలనలో స్పష్టమైన మార్పులు కనిపిస్తున్నాయని తెలిపారు.

# సంపదలోనూ వరుణ్ 'చక్రవర్తి'నే!

ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ లీగ్ అయిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2025 సీజన్ మార్చి 22 నుంచి ప్రారంభం కానుంది. మే 25న ఫైనల్ మ్యాచ్ జరుగుతుంది. మే 18 వరకు లీగ్ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఐపీఎల్ 2025లో మొత్తం 70 లీగ్ మ్యాచ్‌లు ఉన్నాయి. ఆ తర్వాత మే 20న క్వాలిఫయర్ మొదటి మ్యాచ్ జరుగుతుంది. మే 21న ఎలిమినేటర్ మ్యాచ్ జరుగుతుంది. మే 23న క్వాలిఫయర్ 2వ మ్యాచ్ జరుగుతుంది. మే 25న ఫైనల్ మ్యాచ్ జరగనుంది.ఇటీవల ముగిసిన ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో అద్భుతమైన బౌలింగ్ తో అదరగొట్టిన మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తిపై అందరిచూపు ఉంటుంది. తన స్పిన్ మాయాజాలంతో భారత్ కు అద్భుత విజయాలు అందించిన వరుణ్ చక్రవర్తి ఐపీఎల్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు తరఫున ఆడుతున్నారు. రాబోయే ఐపీఎల్ సీజన్ లో దుమ్మురేపడానికి సిద్ధమవుతున్నాడు. అయితే, వరుణ్ చక్రవర్తి పేరుకే కాదు సంపాదనలోనూ చక్రవర్తినే. ఒక ఆర్కిటెక్ట్ నుంచి భారత క్రికెట్ ఆటగాడిగా మారిన అతని ప్రయాణం అసాధారణమైనది. ఇటీవల ఇంగ్లండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో అద్భుతమైన ఆటతీరును కనబరిచిన అతను ఛాంపియన్స్ ట్రోఫీ భారత జట్టులో చోటు దక్కించుకున్నాడు. 2018లో తమిళనాడు ప్రీమియర్ లీగ్‌లో (టీఎన్‌పీఎల్) చోటు దక్కించుకుని అదరగొట్టడంతో 2019లో ఐపీఎల్‌లో పంజాబ్ కింగ్స్ అతడిని రూ.8.40 కోట్లకు కొనుగోలు



చేసింది. ఆ తర్వాత కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) జట్టులో చేరిన తర్వాతే స్పిన్నర్‌గా నిలదొక్కుకున్నాడు. కోల్‌కతా జట్టులో నిలకడగా రాణిస్తుండటంతో గత ఐపీఎల్ వేలంలో రూ.12 కోట్లకు ఆ జట్టు అతడిని రిటైన్ చేసుకుంది. గత రెండు సీజన్లుగా 20 వికెట్లకు పైగా తీసిన అతను కేకేఆర్ బౌలింగ్ విభాగంలో కీలకంగా మారాడు. వరుణ్ చక్రవర్తి 2021లో శ్రీలంకతో జరిగిన అంతర్జాతీయ మ్యాచ్‌లో అరంగేట్రం చేశాడు. ఆ తర్వాత 18 టీ20 మ్యాచ్‌లు ఆడి 7 వికెట్లకు పైగా ఎకానమీ రేటుతో 33 వికెట్లు తీశాడు. అతనికి ఇంకా బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ లేనప్పటికీ, అతను ఒక అంతర్జాతీయ మ్యాచ్‌లో పాల్గొన్నందుకు రూ.1 లక్ష సంపాదిస్తున్నాడు. అలాగే, వరుణ్ చక్రవర్తి లోగో, ఆసిక్స్, విజనరీ 11, కోలెక్సియన్ వంటి బ్రాండ్‌లను ప్రమోట్ చేస్తున్నాడు. ఒక బ్రాండ్ ఒప్పందానికి రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు తీసుకుంటున్నాడు. వరుణ్ చక్రవర్తి గ్యారేజీలో విలువైన కార్లు కూడా ఉన్నాయి. చక్కటి డిజైన్, అధునాతన సాంకేతికతకు పేరుగాంచిన ఆడి క్యూ3, బీఎండబ్ల్యూ ఎక్స్1 కార్లు ఉన్నాయి. క్రిక్ ట్రాకర్ ప్రకారం వరుణ్ చక్రవర్తి అంచనా నికర విలువ రూ.40 కోట్లుగా ఉంది. అతనికి ఆదాయం ఐపీఎల్ ఒప్పందాలు, మ్యాచ్ ఫీజులు, బ్రాండ్ కాంట్రాక్టులు, పెట్టుబడుల ద్వారా వస్తుంది.

# మ్యూజిక్ డైరెక్టర్‌తో స్మృతి మంధాన ప్రేమాయణం!



స్మృతి మంధాన ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రజాదరణ పొందిన క్రికెటర్లలో ఒకరు. ఆమె బ్యాటింగ్ స్టైల్, అద్భుతమైన ఫుట్‌వర్క్, ఆత్మవిశ్వాసంతో కూడిన ఆటతీరు ఆమెను ప్రత్యేకంగా నిలబెట్టాయి. కానీ క్రికెట్ మాత్రమే కాదు, ఆమె వ్యక్తిగత జీవితం కూడా అభిమానుల్లో ఎప్పుడూ చర్చనీయాంశంగా మారుతూ ఉంటుంది. ముఖ్యంగా, ప్రముఖ సంగీత దర్శకుడు పలాష్ ముచ్చల్‌తో ఆమె ప్రేమాయణం తరచుగా వార్తల్లో నిలుస్తూనే ఉంది. స్మృతి మంధాన ప్రస్తుతం ఆర్సీబీ మహిళల జట్టు కెప్టెన్‌గా బాధ్యతలు నిర్వహిస్తోంది. 2024లో ఆమె నాయకత్వంలో ఆర్సీబీ టైటిల్ గెలుచుకున్న విషయం తెలిసిందే. అయితే, 2025 ఎడిషన్‌లో జట్టు కొన్ని అడ్డంకులను ఎదుర్కొంది. ప్లేఆఫ్ రేసులో వెనుకబడినా, మంధాన చివరి మ్యాచ్‌లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచింది. ఈ నేపథ్యంలో, యూట్యూబ్ చానల్‌లో ప్రసారమయ్యే "ఆర్సీబీ పాడ్‌కాస్ట్"లో స్మృతి మంధాన స్పెషల్ గెస్ట్‌గా హాజరైంది. ఈ కార్యక్రమాన్ని ఫన్నీ ఇంటర్వ్యూలతో ఆకర్షణీయంగా మార్చే వ్యక్తి మిస్టర్ నాగ్స్ (డానిష్ సైత్). ఈసారి కూడా తన వ్యంగ్యప్రశ్నలతో మంధానను కొంత ఇబ్బందికి గురిచేశారు.ఇంటర్వ్యూలో మిస్టర్ నాగ్స్, "మీ జీవితంలో ప్లస్ పాయింట్ ఏది?" అని ఆమెను అడిగారు. మొదట, మంధాన అనుమానంగా చూసింది. అయితే వెంటనే, ఆయన పలాష్ ముచ్చల్ గురించి సూచిస్తున్నట్లు స్పష్టమైంది. దీంతో, స్మృతి ఒక్కసారిగా నవ్వేసింది, తర్వాత కొద్దిసేపు సిగ్గుపడిపోయింది. ఈ క్షణం %=జదీ% అభిమానులకు ఎంతో సరదాగా అనిపించింది. సోషల్ మీడియాలో ఈ క్లిప్ విపరీతంగా వైరల్ అవుతూ, అభిమానులు తెగ కామెంట్స్ చేస్తున్నారు. స్మృతి మంధాన-పలాష్ ముచ్చల్ ప్రేమలో ఉన్నారని గత కొన్నేళ్లుగా వార్తలు వస్తూనే ఉన్నాయి. ఇద్దరూ 2018 నుంచి డేటింగ్‌లో ఉన్నట్లు సమాచారం. పలాష్ ముచ్చల్, బాలీవుడ్‌కు చెందిన ప్రముఖ సంగీత దర్శకుడు. అతని పాటలు యువతలో విపరీతమైన క్రేజ్ తెచ్చుకున్నాయి. అయితే, స్మృతి, పలాష్ ఇద్దరూ తమ వ్యక్తిగత జీవితాన్ని ఎక్కువగా పబ్లిక్‌గా ప్రదర్శించరు. కానీ అప్పుడప్పుడు వారిద్దరూ కలిసి ఉన్న ఫోటోలు సోషల్ మీడియాలో కనిపిస్తూ ఉంటాయి. ఆమె మ్యాచ్‌ల్లో బిజీగా ఉండగా, పలాష్ తన మ్యూజిక్ ప్రాజెక్ట్స్‌తో దూసుకుపోతున్నాడు. అయినప్పటికీ, ఇద్దరూ ఒకరికొకరు పూర్తిగా సపోర్ట్ చేస్తుంటారు. ముచ్చల్ తరచుగా మంధాన మ్యాచ్‌లను అంచనా వేస్తూ సోషల్ మీడియాలో పోస్ట్‌లు పెడుతుంటాడు. ఇదే ప్రేమికుల మధ్య అర్థం చేసుకోవడం ఎలా ఉండాలి అనే దానికి ఒక గొప్ప ఉదాహరణ అని చెప్పవచ్చు.

# ఢిల్లీ కొత్త కెప్టెన్‌గా అక్షర్ పటేల్

## • అక్షర్ వైపే మొగ్గు చూపిన ఢిల్లీ యాజమాన్యం

ఐపీఎల్ జట్టు ఢిల్లీ క్యాపిటల్స్ తమ నూతన జట్టును ప్రకటించింది. స్టార్ ఆల్ రౌండర్ అక్షర్ పటేల్ ను సారథిగా నామినేట్ చేసింది. గతేడాది మెగావేలానికి ముందు రూ.18 కోట్లతో తనను రిటైన్ చేసుకున్న ఢిల్లీ.. అతనిపై నమ్మకం ఉంచి, కెప్టెన్ గా నియమించింది. ఇక గతేడాది వేలంలో రూ.14 కోట్లకు కొనుగోలు చేసిన కేఎల్ రాహుల్ ను సారథిగా నియమిస్తారని అందరూ భావించినా, ఢిల్లీ యాజమాన్యం అక్షర్ వైపే మొగ్గు చూపింది. గురువారమే కెప్టెన్సీ ప్రకటనకు సంబంధించి యాడ్ ను రూపొందించింది. సీఐడీ తరహాలో కెప్టెన్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్మెంట్ పేరుతో సీఐడీ సీరియల్ హీరోతోపాటు ఇద్దరు ప్రముఖ సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లతో వీడియోను రూపొందించింది. శుక్రవారం కెప్టెన్ ప్రకటన ఉంటుందన్నట్లుగా పేర్కొంది. దానికి తగ్గట్లుగానే చెప్పిన సమయం మేరకు జట్టు సారథిని ప్రకటించింది. 2019 నుంచి నిలకడగా ఢిల్లీకి ఆడుతున్న అక్షర్.. గతేడాది నుంచి భారత జట్టుకు టీ20లో వైస్ కెప్టెన్ గా వ్యవహరిస్తున్నాడు. గతేడాది టీ20 ప్రపంచకప్ ను భారత్ ను సాధించడంతోపాటు ఇంకా ఎన్నో ద్వైపాక్షిక సిరీస్ లను భారత్ సాధించడంలో ప్రముఖ పాత్ర పోషించాడు. తనను సారథిగా నియమించిన జట్టు యాజమాన్యానికి అక్షర్ థాంక్స్ చెప్పాడు. ఇది తనకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు, జట్టులో అనుభవం గల ఆటగాళ్లు ఉండటంతో కొత్త బాధ్యత తనకేమీ కష్టం కాబోదని ఆత్మ విశ్వాసం వ్యక్తం చేశాడు. ఢిల్లీ జట్టులోనే తను క్రికెటర్ గా ఎదిగానని, ఇప్పుడు జట్టును లీడ్ చేసే అవకాశం రావడం తన అదృష్టమని పేర్కొన్నాడు. మరోవైపు కెప్టెన్ గా ఎన్నికైన అక్షర్ కు జట్టు సహ యజమాని పార్థ్ జిందాల్ విషెస్ చెప్పాడు. క్రికెటర్ గా అక్షర్ పరిణామం చెందడం దగ్గరగా చూశానని, సారథిగా కూడా తను రాణించగలడని విశ్వాసం వ్యక్తం చేశాడు. గత కొంతకాలంగా ఢిల్లీ జట్టులో ప్రధాన సభ్యునిగా అక్షర్ ఎదిగాడు. గతేడాది జట్టు నుంచి మాజీ కెప్టెన్ రిషభ్ పంత్ వెళ్లిపోవడంతో కెప్టెన్సీ లోటు ఏర్పడింది. దీన్ని భర్తీ చేసుకునేందుకు ఢిల్లీ యాజమాన్యం వేచి చూసింది. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ



ముగిసేవరకు వేచి చూసిన టీమ్ యాజమాన్యం.. శుక్రవారం సారథిని ప్రకటించింది. క్యాపిటల్స్ తరఫున ఈ ఏడాది ఏడో సీజన్ ను అక్షర్ ఆడుతున్నాడు. ఓవరాల్ గా 31 ఏళ్ల అక్షర్ కు ఐపీఎల్లో అద్భుతమైన రికార్డు ఉంది. ఇప్పటివరకు తను 150 ఐపీఎల్ గేమ్స్ ఆడాడు. 131 స్ట్రైక్ రేట్ తో 1653 పరుగులు సాధించాడు. అలాగే 7.28 ఎకానమీ రేటుతో 123 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. ఢిల్లీకి ఆది నుంచి ప్రాతినిథ్యం వహిస్తుండటంతోపాటు సీనియర్ ప్లేయర్ కావడం, టీమిండియా వైస్ కెప్టెన్ గా కూడా అనుభవం ఉండటంతో అతని వైపే ఢిల్లీ యాజమాన్యం మొగ్గు చూపింది. ఇటీవల లిమిటెడ్ ఓవర్ ఫార్మాట్లో రాహుల్ కంటే కూడా అక్షరే ముందు వస్తుండటంతో అతనికే కెప్టెన్సీ పగ్గాలు అప్పజెప్పినట్లు తెలుస్తోంది. ఐపీఎల్ 2025 మార్చి 22 నుంచి ప్రారంభం అవుతుండగా, ఢిల్లీ తొలి మ్యాచ్ విశాఖపట్నంలో ఈనెల 24న లక్నో సూపర్ జెయింట్స్ తో జరుగుతుంది. ఈనెల 17 నుంచి ఢిల్లీలో మూడు రోజులపాటు ట్రైనింగ్ క్యాంపు నిర్వహించి, ఆ తర్వాత వైజాగ్ వెళతారు. తాజా ప్రకటనతో ఐపీఎల్ లోని అన్ని జట్ల కెప్టెన్సీ ప్రకటన పూర్తి అయింది.

# సాక్షి పంత్ పెళ్లిలో నవ్వులే పువ్వులు

భారత వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ సోదరి సాక్షి పంత్ పెళ్లి ఇటీవల ఉత్తరాఖండ్ లోని ముస్సోరిలో జరిగిన సంగతి తెలిసిందే. ఈ వేడకుకు ప్రస్తుత, మాజీ క్రికెటర్లు హాజరయ్యారు. అందరిలోకెల్లా సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ గా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ తన ఫ్యామిలీతో అటెండ్ అయ్యాడు. పెళ్లికి ముందు నిర్వహించిన సంగీత్ కార్యక్రమంలో కూడా ధోనీ సందడి చేశాడు. పెళ్లి సందర్భంగా ఏర్పాటు చేసిన పార్టీలో ధోనీ, సాక్షి, పంత్ మధ్య ఆకర్షణీయ సంభాషణ జరిగింది. అక్కడున్న వాళ్లు ఏదో ప్రశ్న అడుగా.. తమ రిలేషన్ షిప్ లో ధోనీనే లక్కీ అని సాక్షి మురిపెంగా చెప్పింది. దీంతో అక్కడున్న వారంతా హుషారయ్యారు. మధ్యలోకి ఎంటరైన పంత్.. ఆడవాళ్లందరూ ఇలాగే అనుకుంటారని కౌంటర్ వేయడంతో అక్కడంతా నవ్వులు పువ్వులు పూశాయి. తాజాగా ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరలైంది. అభిమానులు ఈ వీడియోపై కామెంట్లు చేస్తూ, లేకులు, షేర్లతో హోరెత్తిస్తున్నారు. ఈ పెళ్లికి భారత హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ కూడా హాజరయ్యాడు. ధోనీతో కలిసి తను ఫొటోలు దిగాడు. తాజాగా ఈ ఫొటోలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. నిజానికి 2007 టీ20 ప్రపంచకప్, 2011 వన్డే ప్రపంచకప్ భారత్ సాధించడంలో వీరిద్దరూ కీలకపాత్ర పోషించారు. టీమంతా కలిసి కప్పు సాధిస్తే, ధోనీనే మొత్తం క్రెడిట్ కొట్టేస్తున్నాడంటూ గతంలో పలు సందర్భాల్లో పరోక్షంగా ధోనీపై గంభీర్ విమర్శలు చేశాడు. ఆ తర్వాత వీరెప్పుడు వేదికను పంచుకోలేదు. వీరిద్దరి మధ్య సన్నిహిత సంబంధాలు లేవని ప్రచారంలో ఉంది. సోషల్ మీడియాలో వీరిద్దరి ఫాలోవర్లు అప్పుడప్పుడు ఫ్యాన్స్ వార్ కూడా చేస్తుంటారు. ఈ వేడుకకు మాజీ క్రికెటర్ సురేశ్ రైనా కూడా హాజరయ్యాడు. పెళ్లికి ముందు పంత్ తో కలిసి రైనా చేసిన డ్యాన్స్ ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాను ఒక ఊపాయి. తమలోని డ్యాన్సింగ్ టాలెంట్ ని వీరిద్దరూ ప్రదర్శించారని అభిమానులు మురిసిపోయారు.

# ఫైనల్లోకి ముంబై ఇండియన్స్

## • గుజరాత్ జెయింట్స్‌పై 47 పరుగులతో విజయం

డబ్ల్యూపీఎల్ లో మాజీ చాంపియన్ ముంబై ఇండియన్స్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. అన్నిరంగాల్లో అద్భుత ప్రదర్శన కనబర్చిన ముంబై.. గురువారం జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్ లో గుజరాత్ జెయింట్స్ పై 47 పరుగులతో విజయం సాధించింది. ముంబైలోని బ్రబౌర్న్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ లో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ముంబై నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్లకు 213 పరుగులు చేసింది. ఓపెనర్ హీలీ మథ్యూస్ (50 బంతుల్లో 77, 10 ఫోర్లు, 3 సిక్సర్లు), వన్ డౌన్ బ్యాటర్ నాట్ స్కివర్ బ్రంట్ (41 బంతుల్లో 77, 10 ఫోర్లు, 2 సిక్సర్లు) మెరుపు అర్థ సెంచరీలతో టాప్ స్కోరర్లుగా నిలిచారు. వీరిద్దరూ రెండో వికెట్ కు 133 పరుగులు జోడించడంతో ముంబై భారీ స్కోరు సాధించింది. బౌలర్లలో డానియెల్ గిబ్సన్ కు రెండు వికెట్లు దక్కాయి. భారీ టార్గెట్ ను చూసి బెంబేలెత్తిపోయిన గుజరాత్.. ఛేజింగ్ లో చేతులెత్తేసింది. 19.2 ఓవర్లలో 166 పరుగులకు ఆలౌటై, ఓడిపోయింది. ఓపెనర్ గిబ్సన్ (34) బ్యాటింగ్ లోనూ రాణించి, టాప్ స్కోరర్ గా నిలిచింది. బౌలర్లలో హీలీ మథ్యూస్ 3, అమెలియా కెర్ రెండు వికెట్లతో సత్తా చాటారు. ఈ విజయంతో ముంబై ఫైనల్ కి అర్హత సాధించింది. శనివారం (మార్చి 15న) ఇదే వేదికపై జరిగే తుదిపోరులో రెండుసార్లు ఫైనలిస్టు ఢిల్లీ క్యాపిటల్స్ ను ఢీకొనసుంది. ముంబై విజయం సాధించింది అంటే బ్యాటర్ల ప్రతిభతోపాటు ఆరంభంలోనే మంచి పార్ట్నర్ షిప్ లను నమోదు చేయడంలోనే అనడంలో ఎలాంటి సందేహం లేదు. స్టార్టింగ్ లోనే యస్తిక భాటియా (15) ఔటైనా, బ్రంట్ తో కలిసి హీలీ తన జోరును కొనసాగించింది. వీరిద్దరూ ఎడాపెడా బౌండరీలు బాదడంతో రాకెట్ వేగంతో స్కోరు దూసుకుపోయింది. ముఖ్యంగా హీలీ కంటే బ్రంట్ చాలా వేగంగా ఆడింది. ప్రతి ఒక్క బౌలర్ పై ఆధిపత్యం ప్రదర్శిస్తూ జట్టుకు భారీ స్కోరు అందించారు. ఈ క్రమంలో 36 బంతుల్లో ఫిఫ్టీ చేసుకున్న హీలీ ఔటైంది. ఆ తర్వాత కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ (12 బంతుల్లో 36, 2 ఫోర్లు, 4 సిక్సర్లు) 300 స్ట్రైక్ రేట్ తో పరుగులు సాధించింది. దీంతో జట్టు భారీ స్కోరు సాధించింది. మిగతా బౌలర్లలో కశ్వీ గౌతంకి ఒక వికెట్ దక్కింది. భారీ టార్గెట్ ఛేదనలో గుజరాత్ సరైన వాడిని చూపించలేకపోయింది. ఒత్తిడికి తలొగ్గి, తేలికగా వికెట్లు సమర్పించుకుని పరాజయం పాలైంది. ఆరంభంలోనే బేత్ మూనీ (6) వికెట్ కోల్పోయిన గుజరాత్.. ఆ తర్వాత వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయింది. హర్లీన్ డియోల్ (8), కెప్టెన్ యాష్లీ గార్డెనర్ (8) చేతులెత్తేశారు. అంతకుముందు గిబ్సన్ కాస్త పోరాట పటిమ ప్రదర్శించింది. మధ్యలో ఫోబ్ లిచ్ ఫీల్డ్ (31), భారతి ఫుల్మలి (30) జట్టును గెలిపించేందుకు విఫలయత్నం చేశారు. అయితే ముంబై బౌలర్లు విజృంభించడంతో నాలుగు బంతులు మిగిలిఉండగానే గుజరాత్ ఇన్నింగ్స్ కు తెరపడింది. మిగతా బౌలర్లలో షబ్నిం ఇస్మాయిల్, బ్రంట్ కు తలో వికెట్ దక్కింది.



అక్షరం ప్రజల పక్షం RNI NO: TELTEL/2023/87607 తెలుగు దిన పత్రిక

# బ్రిటన్‌లో చిరంజీవికి అరుదైన గౌరవం

## బ్రిటన్ పార్లమెంట్లో జీవిత సాఫల్య పురస్కారంతో సత్కారం

టాలీవుడ్ అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవికి తాజాగా మరో అరుదైన గౌరవం దక్కింది. బ్రిటన్ ప్రభుత్వం ఆయనకు జీవిత సాఫల్య పురస్కారం ప్రకటించింది. నాలుగు దశాబ్దాలకు పైగా సినీ రంగానికి, సమాజానికి చేసిన సేవలకుగానూ చిరంజీవి అందిస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు అందించనున్నట్లు తెలిపింది. మార్చి 19న యూకే పార్లమెంటు (హౌస్ ఆఫ్ కామన్స్)లో ఈ అవార్డును చిరుకు అందజేయనున్నట్లు పేర్కొంది.యూకేకి చెందిన అధికార లేబర్ పార్టీ పార్లమెంట్ మెంబర్ నవేందు మిశ్రా చిరంజీవిని మార్చి 19న సన్మానించనున్నారు. సోజన్ జోసెఫ్, బాబ్ బ్లాక్ మన్ సహా ఇతర పార్లమెంట్ సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. అదే వేదికపై బ్రిడ్జ్ ఇండియా సంస్థ... సినిమా, ప్రజాసేవ, దాతృత్వానికి చిరంజీవి చేసిన కృషిని గుర్తించి కల్చరల్ లీడర్షిప్ ద్వారా ప్రజాసేవలో ఎక్సలెన్స్ కోసం 'జీవిత సాఫల్య పురస్కారం' ప్రదానం చేయనున్నారు.

ఇక బ్రిడ్జ్ ఇండియా అనేది యూకేలో ఒక ప్రముఖ సంస్థ. ఇది పబ్లిక్ పాలసీని రూపొందించడానికి పనిచేస్తుంది. అలాగే వివిధ రంగాల్లోని వ్యక్తులు సాధించిన విజయాలు, వారు తమ చుట్టూ ఉన్న సమాజంపై చూపించిన ప్రభావం మరింత విస్తృతం కావాలనే ఉద్దేశంతో వారిని సత్కరిస్తుంది. కాగా, బ్రిడ్జ్ ఇండియా సంస్థ జీవిత సాఫల్య పురస్కారాన్ని తొలిసారిగా అందజేస్తోంది. దాన్ని చిరంజీవి అందుకోనుండటం విశేషం. ఇది ఆయన కీర్తి కిరీటంలో మరో కలికితురాయిగా నిలుస్తుంది.బ్రిటన్‌కు చెందిన పార్లమెంట్ సభ్యులు, బ్రిడ్జ్ ఇండియా వంటి ప్రఖ్యాత సంస్థ




అంతర్జాతీయ వేదికపై చిరంజీని సన్మానించటం, ఆయనకు లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డ్ ఇవ్వడం అనేది ప్రత్యేకమైన సందర్భం.2024లో భారత ప్రభుత్వం నుంచి రెండో అత్యున్నత పౌర పురస్కారం పద్మ విభూషణ్ ను చిరంజీవి అందుకున్నారు. అలాగే గతేడాది అత్యంత సమర్ధవంతమైన నటుడు, డ్యాన్సర్ గా గిన్నిస్ వరల్డ్ రికార్డ్ లో కూడా చోటు సంపాదించారు. ఏ.ఎన్.ఆర్ శత జయంతి సందర్భంగా అక్కినేని ఇంటర్నేషనల్ ఫౌండేషన్ 2024లో చిరంజీవికి ప్రతిష్టాత్మక ఎ.ఎన్.ఆర్ జాతీయ అవార్డును సైతం ప్రదానం చేసింది.

# మే 9న'హరిహర వీరమల్లు'




పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న 'హరిహర వీరమల్లు' సినిమా నుంచి హోలీ పండుగ సందర్భంగా మేకర్స్ బిగ్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ చిత్రానికి సంబంధించిన కొత్త విడుదల తేదీని ప్రకటించారు. ఈ మేరకు ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేసిన నిర్మాణ సంస్థ మే 9న సినిమాను రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఇక తాజాగా విడుదలైన కొత్త పోస్టర్‌లో పవన్‌తో పాటు కథానాయిక నిధి అగర్వాల్ కూడా గుర్రపు స్వారీ చేస్తూ కనిపిస్తున్నారు. ఈ పోస్టర్ ద్వారా మేకర్స్ పవన్ అభిమానులకు, సినీ ప్రేక్షకులకు హోలీ విషెస్ తెలియజేశారు. కాగా, ఇంతకుముందు మార్చి 28న ఈ సినిమాను విడుదల చేయనున్నట్టు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఆ తేదీని మార్చారు. విడుదల తేదీని మే 9కి వాయిదా వేశారు. ఆస్కార్ అవార్డు విజేత ఎంఎం కీరవాణి బాణీలు అందిస్తున్న ఈ మూవీకి జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి సంయుక్తంగా దర్శకత్వం వహిస్తున్నారు. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ. దయాకర్‌రావు నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని 17వ శతాబ్దంలో సాగే కథ నేపథ్యంలో రెండు భాగాలుగా తీసుకురానున్నారు. ఈ చిత్రంలో పవన్ సరసన నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తుండగా... బాలీవుడ్ నటుడు బాబీ డియోల్, నర్గీస్ ఫక్రీ, నోరా ఫతేహి, సునీల్ తదితరులు కీలక పాత్రలను పోషిస్తున్నారు.



# రాయలసీమ నేపథ్య కథలో అక్కినేని అఖిల్


కెరీర్‌లో బ్లాక్‌బస్టర్ హిట్ కోసం ఎదురుచూస్తున్నారు యువ హీరో అక్కినేని అఖిల్. గత చిత్రం 'ఏజెంట్' ఆశించిన స్థాయిలో సక్సెస్‌కాకపోవడంతో తదుపరి సినిమాల విషయంలో ప్రత్యేక శ్రద్ధతీసుకుంటున్నారు. ప్రస్తుతం అఖిల్ స్వీయ నిర్మాణ సంస్థ అన్న పూర్ణ స్టూడియోస్‌లో ఓ చిత్రాన్ని చేస్తున్నారు. మురళీ కిషోర్ అబ్బూరి దర్శకుడు. ఇటీవలే ఈ సినిమాను అధికారికంగా ప్రకటించారు. నేటి నుంచి హైదరాబాద్‌లో రెగ్యులర్ షూటింగ్ మొదలుకానున్నట్లు తెలిసింది. రాయలసీమ నేపథ్యంలో పవర్‌ఫుల్ మాస్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నట్లు సమాచారం. అధికభాగం చిత్తూరు జిల్లాలో షూటింగ్ చేస్తారట. శ్రీలీలను కథానాయికగా తీసుకునే అవకాశముందని తెలిసింది. ఈ చిత్రానికి 'లెనిన్' అనే టైటిల్‌ను పెట్టబోతున్నారని వార్తలొస్తున్నాయి. దసరా బరిలో రిలీజ్ చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# చెత్త ప్రశ్నకు సమాధానం ఎందుకు



ప్రస్తుతం తెలుగు, తమిళ్ భాషల్లో క్రేజీ హీరోయిన్‌గా వెలుగొందుతోంది మలయాళ బ్యూటీ మాళవిక మోహనన్. తంగలాన్ సినిమాతో ఈ ముద్దుగుమ్మ క్రేజ్ అమాంతం పెరిగిపోయింది. ఆ మధ్యన ఓ హిందీ సినిమాలోనూ తళుక్కుమందీ అందాల తార. ఇక ప్రస్తుతం ప్రభాస్ ది రాజాసాబ్ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తోందీ మలయాళ ముద్దుగుమ్మ. సినిమాల సంగతి పక్కన పెడితే సోషల్ మీడియాలోనూ ఫుల్ యాక్టివ్ గా ఉంటుంది మాళవిక. తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ విషయాలను అందులో షేర్ చేసుకుంటుంది. అలాగే ఎప్పటి కప్పుడు తన గ్లామరస్ అండ్ ఫ్యాషనబుల్ ఫోటోలు, వీడియోలను తన ఫాలోవర్లతో పంచుకుంటుంది. ఇక తీరిక దొరికినప్పుడల్లా నెటిజన్లతో ముచ్చటిస్తుంటుందీ అందాల తార. వారు అడిగే ప్రశ్నలకు ఎంతో ఓపికగా సమాధానాలిస్తుంటుంది. అలా తాజాగా కూడా తన ఫాలోవర్లతో ముచ్చటించింది మాళవిక. ట్విట్టర్ వేదికగా అభిమానులు అడిగిన పలు ప్రశ్నలకు ఆసక్తికర సమాధానాలు ఇచ్చింది. తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్ నకు సంబంధించి ఎవరికీ తెలియని విషయాలను పంచుకుంది. అయితే ఇదే సమయంలో ఒక నెటిజన్ దీనిని అడ్వాంటేజ్ గా తీసుకున్నాడు. ఓ నెటిజన్ మాళవికాను డైరెక్ట్‌గా మీరు వర్జినా అని ప్రశ్నించాడు. దీనికి స్పందించిన మాళవిక.. 'ఈ రకమైన చెత్త ప్రశ్నలు ఎందుకు అడుగుతున్నారు. ఇలాంటివి అడగడం మానేయండి' అని గట్టిగా ఇచ్చిపడేసింది. దీంతో సదరు నెటిజన్ తన ప్రశ్నను డిలీట్ చేశాడు. ఇక మాళవిక ట్వీట్ మాత్రం నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ప్రస్తుతం మాళవిక పాన్ ఇండియా సూపర్ స్టార్ ప్రభాస్ తో కలిసి 'ది రాజా సాబ్'సినిమాలో నటిస్తోంది. మారుతి తెరకెక్కిస్తోన్న ఈ సినిమాలో నిధి అగర్వాల మరో హీరోయిన్ గా నటిస్తోంది. అలాగే వరలక్ష్మీ శరత్ కుమార్, సంజయ్ దత్, అనుపమ్ ఖేర్, రిద్ది కుమార్, మురళీ శర్మ, జరీనా వాహబ్, వెన్నెల కిశోర్, బ్రహ్మానందం, యోగిబాబు, వంటి ప్రముఖులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. తమన్ స్వరాలు సమకూరుస్తున్నారు. ప్రస్తుతం ది రాజా సాబ్ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటోంది.

# అప్పుడు నేను తప్పు చేశాను.. ఇప్పుడు మానేశా.. : సుప్రీత




సురేఖావాణి కూతురు సుప్రీత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. సోషల్ మీడియాలో ఈ బ్యూటీకి మంచి క్రేజ్ ఉంది. తన వీడియోలు, ఫొటోలతో కుర్రాళ్లను కవ్విస్తుంది. అంతే కాదు ఈ మధ్య గ్లామర్ షోతో అభిమానులను కవ్విస్తుంది. హీరోయిన్స్ ను మించి తన అందాలతో మతిపోగొడుతోంది. త్వరలోనే ఈ చిన్నది హీరోయిన్ గా సినిమా చేస్తుంది. ఎన్నో సినిమాల్లో అద్భుతమైన పాత్రలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది. సూపర్ హిట్ సినిమాల్లో మంచి పాత్రలు చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆమె మరెవరో క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా తనకంటూ మంచి క్రేజ్ సొంతం చేసుకున్న సురేఖ వాణి. ఆమె కూతరు సుప్రీత త్వరలోనే హీరోయిన్ గా ఎంట్రీ ఇవ్వనుంది. సురేఖావాణి కూతురు సుప్రీత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. సోషల్ మీడియాలో ఈ బ్యూటీకి మంచి క్రేజ్ ఉంది. తన వీడియోలు, ఫొటోలతో కుర్రాళ్లను కవ్విస్తుంది. అంతే కాదు ఈ మధ్య గ్లామర్ షోతో అభిమానులను కవ్విస్తుంది. హీరోయిన్స్ ను మించి తన అందాలతో మతిపోగొడుతోంది. త్వరలోనే ఈ చిన్నది హీరోయిన్ గా సినిమా చేస్తుంది. మొనీమద్యే అమర్ దీప్ హీరోగా ఓ సినిమాను అనౌన్స్ చేశారు. ఈ సినిమా షూటింగ్ ఇటీవలే మొదలైంది. త్వరలోనే ఈ సినిమా నుంచి అప్డేట్స్ ఇవ్వనున్నారు. ఇదిలా ఉంటే తాజాగా సుప్రీత ఓ ఆసక్తికర వీడియోను షేర్ చేసింది. ఇక ఇప్పుడు ఎక్కడ చూసిన బెట్టింగ్ యాప్స్ పై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. సోషల్ మీడియా ఇన్ఫులెన్సర్స్ బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేస్తున్నారు. బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేస్తున్న వారిని పోలీసులు అరెస్ట్ చేస్తున్నారు. దాంతో పోలీసులు కూడా సోషల్ మీడియా ఇన్ఫులెన్సర్స్ కు సీరియస్ వార్నింగ్ ఇస్తున్నారు. ఈ క్రమంలోనే బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చెయ్యొద్దు అంటూ అవేర్నెస్ చేస్తున్నారు కొందరు. అలానే సుప్రీత కూడా బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేయకండి అంటూ ఓ వీడియో చేసింది. సోషల్ మీడియా ఇన్ఫ్లుఎన్సర్స్ తెలిసో తెలియకో బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేస్తున్నారు. నేను కూడా గతంలో చేశాను ఇప్పుడు మానేశాను అని తెలిపింది. ఎవ్వరూ బెట్టింగ్ యాప్స్ ను నమ్మకండి. ఈజీ మనీకి అలవాటుపడకండి. బెట్టింగ్ యాప్స్ ను డిలీట్ చేయండి అంటూ వీడియో చేసింది. అలాగే ఆమె తల్లి సురేఖ వాణి కూడా ఓ వీడియో చేశారు. ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# కేబీసీ హోస్ట్‌కు అమితాబ్ గుడ్‌బై

కౌన్ బనేగా కరోడ్ పతి ఈ షో ఆధారంగానే పలు భాషలలో ఇలాంటి షోలు రూపొంది మంచి సక్సెస్ అయ్యాయి. అయితే హిందీలో బిగ్ బీ అమితాబ్ బచ్చన్ హోస్ట్‌గా వస్తోన్న ప్రముఖ క్విజ్ షో 'కౌన్ బనేగా కరోడ్‌పతి ఎంతో మందికి మంచి వినోదం పాటు విజ్ఞానం కూడా అందించింది. హోస్ట్ సీట్‌లో అమితాబ్ బచ్చన్ తప్ప మరో సెలబ్రిటీని ఎవరు కూడా పెద్దగా ఊహించుకోలేకపోయారు. ఇటీవలే 16వ సీజన్ పూర్తి కాగా.. ఈ షో హోస్ట్ నుంచి అమితాబ్ తప్పుకుంటారనే వార్తలు నెట్టింట తెగ హల్‌చల్ చేశాయి. బిగ్ బి ఈ షోను వీడుతున్నట్లు వార్తలు రావడంతో అభిమానుల గుండె పగిలినం పని అయింది. అయితే ఒకవేళ అమితాబ్ బచ్చన్' నుంచి వెళ్ళిపోతే ఆయన స్థానంలో షారూఖ్ ఖాన్ లేదా ఐశ్వర్యరాయ్ హోస్ట్‌గా వస్తారని కూడా ప్రచారం జరిగింది. గత కొద్ది రోజులుగా ఇలా ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో బిగ్ బీ క్లారిటీ ఇచ్చేశారు. 16వ సీజన్ చివరి ఎపిసోడ్‌లో మాట్లాడిన ఆయన ఎమోషనల్ స్పీచ్ ఇస్తూ అన్ని రూమర్స్‌కి చెక్ పెట్టారు. గత 16 సీజన్లలో కౌన్ బనేగా కరోడ్‌పతి విశేష ఆదరణ పొందింది. నేను హోస్ట్‌గా వ్యవహరించిన ప్రతిసారీ ఆడియన్స్ నుంచి నాకు ఎంతో ప్రేమ మద్దతు లభించింది. గత 25 ఏళ్లుగా మమ్మల్ని అదే ప్రేమ, మద్దతు నిలబెట్టింది. ఈ 25 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణం నిజంగా విజయవంతమైందని నేను నమ్ముతున్నాను. ఇక లేడిస్ అండ్ జెంటిల్మెన్ వచ్చే సీజన్‌లో మళ్లీ మిమ్మల్ని కలుస్తాను. మీ కృషిని నమ్మండి, కలలని సజీవంగా ఉంచుకోండి. ఎక్కడ ఆగకండి, ఎవరికి తలవంచకండి. మీరు ఇప్పుడు ఎలా ఉన్నారో అలానే ఉంటే వారు విలువైన వారు. ఈ సీజన్ నుండి నిష్క్రమిస్తున్నాను. తిరిగి వచ్చే సీజన్‌లో కలుద్దాం అని అమితాబ్ బచ్చన్ అనడంతో వచ్చే సీజన్‌కి కూడా ఆయనే హోస్ట్‌గా ఉంటారని అందరికి ఓ క్లారిటీ వచ్చేసింది. ఇక అమితాబ్ విషయానికి వస్తే 80 ఏళ్ల వయస్సులో కూడా చాలా ఎనర్జిటిక్‌గా ఉన్నారు.షోలు, సినిమాలతో సందడి చేస్తున్నారు. గతేడాది ప్రభాస్ 'కల్కి 2898 ఏడీ'లో అశ్వత్థామ పాత్రలో మెప్పించిన ఆయన రజినీ వేట్టయాన్ సినిమాలో జస్టిస్ సత్యదేవ్‌గా కనిపించి అలరించారు. ప్రస్తుతం అమితాబ్ 'రామాయణ సినిమా చేస్తున్నట్టు తెలుస్తుంది.



# సరికొత్త రికార్డు సృష్టించిన 'సంక్రాంతికి వస్తున్నాం'



విక్టరీ వెంకటేశ్ హీరోగా, అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన కామెడీ ఎంటర్టైనర్ 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా సూపర్ హిట్ అయింది. ఈ చిత్రం రూ. 300 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి బాక్సాఫీస్ ను షేక్ చేసింది. ఈ సినిమాలో ఐశ్వర్య రాజేశ్, మీనాక్షి చౌదరిలు కథానాయికలుగా నటించారు. ఈ చిత్రం ఇటీవలే అటు టీవీతో పాటు, ఇటు ఓటీటీలోకి వచ్చింది. టీవీ ప్రీమియర్ టీఆర్పీ రేటింగ్ లో ఈ సినిమా సరికొత్త రికార్డు సృష్టించింది. మార్చి 1న సాయంత్రం 6 గంటలకు జీ తెలుగు ఛానల్లో ఈ చిత్రం టెలికాస్ట్ అయింది. ఈ చిత్రానికి ఏకంగా 15.92 రేటింగ్ నమోదయింది. ఈ రేటింగ్ కేవలం జీ తెలుగు ఎస్డీ ఛానల్స్ కు సంబంధించినది. జీ తెలుగు హెచ్డీలో 2.3 రేటింగ్ సొంతం చేసుకుంది. మొత్తంగా 18కి పైగా రేటింగ్ నమోదయింది.మార్చి 1న సాయంత్రం 6 గంటలకు ఓటీటీలో స్ట్రీమింగ్ ప్రారంభమయింది. తొలి 12 గంటల్లోనే ఏకంగా 100 మిలియన్ల స్ట్రీమింగ్ మినిట్స్ నమోదయ్యాయి. ఆర్ఆర్ఆర్, హనుమాన్ వంటి సినిమాల రికార్డులను కూడా ఈ చిత్రం బద్దలుగొట్టింది. 200 మిలియన్లు, 300 మిలియన్ల స్ట్రీమింగ్ మినిట్స్ రికార్డులను కూడా సొంతం చేసుకుంది.